APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

సంపుటి :01 సంచిక : 120 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ శుక్రవారం-08 - మే - 2026

ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

## తిరుమల లడ్డు వ్యవహారంపై ఏపీ సర్కారు కీలక నిర్ణయం



లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై

ఇప్పటికే విచారణ జరిపిన ఏక సభ్య కమిటీ

ఈ కమిటీ నివేదికను అధ్యయనం చేసేందుకు హైలెవెల్ కమిటీని నియమించిన ప్రభుత్వం

వారంలోగా నివేదిక సమర్పించాలని

ఉన్నత స్థాయి కమిటీకి ఆదేశం

అమరావతి : తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతతో పాటు ఇతర వివాదస్పద అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో

## ఉపరితల ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన




కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు

ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించిన వాతావరణ శాఖ

ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. కర్ణాటక నుండి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పుల వల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి, వాతావరణం చల్లబడే అవకాశం ఉంది. మిగతా..2లో

## అమరావతిలో కొత్త విద్యాశకం.. వైద్య కళాశాల, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఏపీ సీఆర్డీఏ ఒప్పందం



2

- ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని విద్యా రంగంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని విద్యా రంగంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి వైద్య విద్య, నైపుణ్యాధారిత శిక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీతో ఏపీ సీఆర్డీఏ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రాజధానిలో మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు అంశంపై

## నేను కాదు మనం' - సింగపూర్ అత్యుత్తమ విధానాలతో మోడల్ జిల్లా

### సింగపూర్ తరహా అభివృద్ధికి ప్రణాళికలు

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి వాటిని సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించాలన్న మంత్రులు




వివరాలు 2లో..

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ క్రమంలో సింగపూర్ వెళ్లొచ్చిన మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సింగపూర్ తరహాలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు పలు సలహాలు ఇచ్చారు. ఆర్థికపరమైన సవాళ్లను అధిగమిస్తూ ఏపీ ముందుకు వెళ్తోందని కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. ప్రజలకు ఏం మేలు జరుగుతుందోననే అంశాన్ని ఆలోచించి ప్రతి పైసా ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన జీవితం కల్పించేలా ప్రాధాన్యతలను మార్చుకుంటూ వెళ్తున్నామన్నారు. వ్యవస్థలో లోపాలను సవరించుకుంటూ ఆదాయాలను పెంచుకోవాలని

## ఇక విద్యా శాఖ మొత్తానికీ ఒకే డ్యాష్‌బోర్డు


### మంత్రి నారా లోకేష్.కీలక ప్రకటన



2లో

- ★ పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యను ఒకే గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నం
- ★ హాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వివరాలు డ్యాష్‌బోర్డులో అందుబాటు
- ★ త్వరలో ప్రజలకు సైతం ఈ డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తెస్తామని స్పష్టీకరణ
- ★ ఉత్తమ విధానాలకు కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామన్న సీఎం చంద్రబాబు

## ఏ ఉగ్రస్థావరం సురక్షితం కాదు- ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభం



2

- ఆపరేషన్ సిందూర్‌తో ఆ సందేశమిచ్చామన్న సైన్యం
- ప్రజలు, భద్రత, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడుకోగలదని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్‌కు నేటితో ఏడాది పూర్తి అయిన వేళ త్రివిధ దళాల అధిపతుల సమావేశం

## గవర్నర్లు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారు

## కపిల్ సిబల్ కీలక వ్యాఖ్యలు

- సుప్రీంకోర్టు తీర్పు, సర్కారియా కమిషన్ సిఫార్సులు పాటించాలి
- టీవీకే ప్రభుత్వం రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు
- ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకేను ఆహ్వానించకపోవడంపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ఆగ్రహం



ఢిల్లీ: గవర్నర్‌లు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని రాజ్యసభ ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఆరోపించారు. తమిళనాడులో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకేకు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ అనుమతి ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. బీజేపీకి ఎన్నికల ప్రక్రియను తారుమారు చేసే అవకాశాన్ని ఇచ్చేందుకు గవర్నర్ సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. "కనీసం ఇప్పటికైనా గవర్నర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, టీవీకేను ఆహ్వానిస్తారని ఆశిస్తున్నాను. అది నిబంధన. గవర్నర్ ఆర్లేకర్‌కు మిగతా..2లో

## తమిళనాట గవర్నర్ తీరుపై విపక్షాల అసహనం

- ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలంటూ గవర్నర్‌ను మరోసారి కలిసిన విజయ్
- ఎమ్మెల్యేల మద్దతు చూపించాలని గవర్నర్ సూచించినట్లు ప్రచారం
- విజయ్‌కు మద్దతుగా వీసీకే, సీపీఐ, కమల్ హాసన్

### విజయ్‌కు సపోర్ట్ గా వ్యాఖ్యలు



ఢిల్లీ : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎవరికీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ కొనసాగుతోంది. మిగతా..2లో

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్



2

- కరీంనగర్‌లో గంగుల కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తల దాడి
- కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసిన కేటీఆర్
- ప్రజాస్వామ్యంపై దాడి అన్న హరీశ్ రావు

హైదరాబాద్ : కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఈ ఘటనను బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, ఇది అధికార పార్టీ అండతో జరుగుతున్న దుశ్చర్య అని వారు మండిపడ్డారు. ఘటన జరిగిన వెంటనే కౌశిక్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్న కేటీఆర్... కౌశిక్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తల భద్రత గురించి ఆరా తీశారు.

## మహిళా స్వయం సహాయక బృందాలకు గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క

- మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు.
- ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు.



హైదరాబాద్, మే07: మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో మిగతా..2లో

## ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్దిదారుల ఎంపిక

- ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు సకాలంలో విడుదల చేయాలని పొంగులేటి ఆదేశం
- ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్న మంత్రి



ఢిల్లీ : ఈనెల 20వ తేదీలోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మంత్రి సూచించారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సేకరించి వినియోగించని భూముల్లో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## అమరావతిలో కొత్త విద్యాశకం.. వైద్య కళాశాల, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఏపీ సీఆర్డీఏ ఒప్పందం

గురువారం లీజ్ ఒప్పంద ప్రక్రియ అధికారికంగా పూర్తయింది. ఈ ప్రాజెక్టు కోసం మంగళగిరి మండలం నిడమర్రు గ్రామ పరిధిలో సుమారు 23 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన సీఆర్డీఏ కేటాయించింది. ఈ ఒప్పంద కార్యక్రమం సీఆర్డీఏ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీఆర్డీఏ డైరెక్టర్ చిరాన్ రాయ్, ఆదిత్య ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ఆద్విక్ బొల్లినేని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అనంతరం ఆదిత్య ఎడ్యుకేషన్ ప్రతినిధులు తమ భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా.. మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాధారిత ఉన్నత విద్యను అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. విద్యార్థులకు విస్తృతమైన పరిశోధనలకు అవకాశం కల్పిస్తూ.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ సంస్థలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

## ఇక విద్యా శాఖ మొత్తానికీ ఒకే డ్యాష్‌బోర్డు

అమరావతి : రాష్ట్ర విద్యాశాఖ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ, ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించబోతున్నట్లు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని విభాగాల పనితీరును దీని ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. "విద్యాశాఖకు సంబంధించి ఒక సమగ్రమైన కేపీఐ (కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్) డ్యాష్‌బోర్డును రూపొందించాం. విద్యార్థుల హాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వంటి కీలక అంశాలను ఇందులో పొందుపరిచాం. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో ఈ డ్యాష్‌బోర్డు కలెక్టర్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది" అని వివరించారు. 'డెమాక్రటైజేషన్ ఆఫ్ డేటా' తమ లక్ష్యమని, త్వరలోనే ఈ డ్యాష్‌బోర్డును ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఉత్తమ విధానాలు (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేసేందుకు జిల్లాల కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా, స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు మెంటార్‌గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి.

## గవర్నర్లు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారు : కపిల్ సిబల్ కీలక వ్యాఖ్యలు

నిబంధనలు గురించి తెలుసు అనుకుంటున్నాను. కానీ ఎప్పుడైతే గవర్నర్లు బీజేపీ ఏజెంట్లుగా మారతారో అప్పుడు వారు బీజేపీ చెప్పినట్లు నడుచుకుంటారు. ఇప్పుడు తమిళనాడులో ప్రస్తుత పరిస్థితిపై గవర్నర్‌కు స్పష్టమైన అవగాహన ఉందని అనుకుంటున్నాను. ఆయన కచ్చితంగా సుప్రీం కోర్టు తీర్పు, సర్కారియా కమిషన్ సిఫార్సులను పాటించాలి. కారణం ఏమిటంటే సమయాన్ని వృథా చేస్తూ బీజేపీకి ఎన్నికల ప్రక్రియను తారుమారు చేసే అవకాశాన్ని ఇవ్వాలని చూస్తున్నారు. దాని ద్వారా ఎలాగైనా టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. టీవీకే నాయకుడు గవర్నర్‌ను కలిశారని నేను నమ్ముతున్నాను. గవర్నర్ ఆయనతో మీ మెజారిటీని నిరూపించుకోమన్నారు. మీకు మెజారిటీ లేదని చెప్పడం గవర్నర్ బాధ్యత కాదు. ఎందుకంటే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన బొమ్మై కేసు తీర్పు ప్రకారం ఎవరికి మెజారిటీ ఉందో లేదో గవర్నర్ నిర్ణయించలేరని స్పష్టంగా ఉంది.

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (బండి సంజయ్) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు ఇలా బహిరంగంగా దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఘటనను 'ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కార్యాలయంపై కర్రలు, రాడ్లతో దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గూండాయిజం పెచ్చుమీరుతోందని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని హరీశ్ రావు మండిపడ్డారు.

## తిరుమల లడ్డు వ్యవహారంపై ఏపీ సర్కారు కీలక నిర్ణయం

ఇప్పటికే ఈ వ్యవహారంపై విచారణ జరిపిన ఏక సభ్య కమిటీ నివేదికను లోతుగా అధ్యయనం చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన హై లెవెల్ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, డీజీపీ, న్యాయ శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్నారు. నివేదికలోని సాంకేతిక, పరిపాలనాపరమైన, న్యాయపరమైన అంశాలను సమగ్రంగా సమీక్షించి, బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై ఈ కమిటీ మార్గదర్శకాలను రూపొందించనుంది. ఈ అత్యున్నత స్థాయి కమిటీ తన నివేదికను వారంలోగా ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాలు అందాయి. లడ్డూ తయారీలో నిబంధనల ఉల్లంఘన ఎక్కడ జరిగింది, అందుకు గల కారణాలను విశ్లేషించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం.

## ఉపరితల ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన

తెలంగాణ విషయానికి వస్తే... జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాల వర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు తమ కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు.

## వేయి పూలు వికసించనీయండి!

మావోయిస్టు పార్టీ ఓటమిపై నేను వరసగా చేస్తున్న విశ్లేషణల నేపథ్యంలో కొంతమంది విప్లవాభిమానుల నుంచి డిఫరెంట్ ఫీడ్‌బ్యాక్ వచ్చింది. "పార్టీ ఓటమిపై మీరు చేస్తున్న సమీక్షలను, చెబుతున్న విషయాలను ఎవరూ కాదనలేరు.. మీ రచనలు ఆలోచింపదగినవిగా, భవిష్యత్ తరాలు గుణపాఠం నేర్చుకునే విధంగా ఉన్నాయి. అయితే, గత 60 ఏళ్లలో ఆ పార్టీ తెలుగు రాష్ట్రాల్లోని, ఇతర రాష్ట్రాల ఆదివాసీ ప్రాంతాల్లోని పేద, అట్టడుగు వర్గాల జీవితాల్లో, మొత్తం సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు రావడానికి కారణమైందనే కోణం మిస్సవుతున్న ఫీలింగ్ కలుగుతోంది. వాటి పైన కూడా రాస్తే బాగుంటుంది" అని అభిప్రాయపడ్డారు. ఈ ఫీడ్‌బ్యాక్ నన్ను ఆలోచింపజేసింది.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మౌలిక మార్పులు..

నిజమే.. నక్సలైట్, మావోయిస్టు ఉద్యమం తెలంగాణ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ సమాజంలో కాలం చెల్లిన సామాజిక కట్టుబాట్లను కూల్చివేయడంలో ప్రధాన భూమిక పోషించింది. దొరల గడీల అరాచకాలను ఎదిరించి, దశాబ్దాల కాలంగా సాగుతున్న వెట్టి చాకిరిని అంతం చేయడంలో విజయం సాధించింది. భూస్వాముల కబ్జాలో ఉన్న వేలాది ఎకరాలను "దున్నేవారికే భూమి" లక్ష్యంతో పేదలకు పంపిణీ చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మౌలిక మార్పులకు పునాదులు వేసింది. ఈ క్రమంలో దళితులు, ఆదివాసులు, వెనుకబడిన వర్గాల్లో ఆత్మగౌరవం పెరిగింది. కుల వివక్షకు వ్యతిరేకంగా బలమైన సామాజిక చైతన్యం ఆవిర్భవించింది. ప్రధాన స్రవంతి రాజకీయాల్లో వాళ్లు చేరడానికి తోడ్పడింది.

ఆదివాసీలకు స్వయంపాలన పాఠాలు..

ఆదివాసీ ప్రాంతాల్లో నక్సలైట్ ఉద్యమం అటవీ హక్కుల పోరాటానికి శంఖం ఊదింది. ఛత్తీస్‌గఢ్, గడ్చిరోలి, ఒరిస్సా, జార్ఖండ్ తదితర ప్రాంతాల్లో జనతన సర్కార్లు, క్రాంతికారీ కిసాన్ కమిటీల రూపంలో ఆదివాసీలకు స్వయంపాలనపై, జల్-జంగల్-జమీన్‌పై తమకున్న హక్కులపై అవగాహన కల్పించింది. తునికాకు సేకరణ, ఇతర అటవీ ఉత్పత్తుల అమ్మకాల్లో కాంట్రాక్టర్ల దోపిడీని అడ్డుకుని, కూలీ రేట్లను గణనీయంగా పెంచడం ద్వారా వారి ఆర్థిక స్థితిగతులలో గొప్ప మార్పు తెచ్చింది. అబూజ్‌మాడ్ వంటి మారుమూల ప్రాంతాల్లో సైతం మహిళలను క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘం వంటి సంస్థల్లో చేర్చి, వారిని సామాజిక, రాజకీయ నిర్ణయాల్లో భాగస్వాములను చేసి పితృస్వామ్య పోకడలపై పోరాడింది.

సాంస్కృతిక, భావజాల రంగంలో ఈ ఉద్యమం ఒక నూతన సంప్రదాయాన్ని సృష్టించింది. జన నాట్య మండలి, విరసంలే కాకుండా ఎక్కడికక్కడే వేర్వేరు సాహితీ కళా సంస్థల ద్వారా కవులు, రచయితలు, కళాకారులు ఎన్నెన్నో సాహిత్య, జానపద రూపాలను విప్లవ భావజాలంతో జోడించి ప్రజల్లోకి తీసుకెళ్లారు. విప్లవ సాహిత్యం తెలుగు భాషకు కొత్త రూపాన్నిచ్చింది. లిపి లేని భాషలకు గొంతుకనిచ్చింది. సామాన్యుడి కష్టాలను పాటలుగా, కథలుగా, కవితలుగా మలిచింది.

రక్తచరిత్ర దారుల్లోనే సమాజాభివృద్ధి..

ఇలా చెపుతూ పోతుంటే ఎన్ని పేజీలైనా, ఎన్ని పుస్తకాలైనా సరిపోవు. ఎందరు రాసినా చాలదు. సుదీర్ఘకాలం నడిచిన ఒక సాయుధ ఉద్యమం కొన్ని ముఖ్యమైన స్వీయాత్మక(పార్టీ అంతర్గత నిర్ణయాలు), వస్తుగత(సామాజిక మార్పులు) లోపాల మూలంగా అనివార్య పరిస్థితుల్లో ఓటమి పాలైంది. అలాంటి ఓటమిని అన్ని కోణాల్లో విశ్లేషించి, కారణాలను వెలికి తీయడం, గుణపాఠాలు నేర్చుకోవడం

# నేను కాదు మనం' - సింగపూర్ అత్యుత్తమ విధానాలతో మోడల్ జిల్లా

మొదటి పేజి తరువాయి

తెలిపారు. 'నేను కాదు మనం' అనే విధానం- సింగపూర్ అత్యుత్తమ విధానాలతో మోడల్ జిల్లా ఏర్పాటు: చంద్రబాబు అవసరమైన ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి: రాష్ట్రంలోని డిజిటల్ ఇన్‌ఫ్రాను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. వృథా ఖర్చులను తగ్గించుకుని అభివృద్ధి కోసం వ్యయాలను పెంచాల్సి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన ప్రాజెక్టులపై ఎక్కువ ఖర్చు పెట్టాలన్నారు. ప్రజలకు ఫలితాలను చూపించేలా పని చేయాలన్నారు. బడ్జెట్ ను దాటి ప్రతిపాదనలు చేయటం సరికాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఏ ప్రాజెక్టులు అవసరమో దానిపై దృష్టి పెట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. 500 రకాల సేవలు: సింగపూర్ తన పనులను చాలా ఖచ్చితంగా, సమన్వయంతో చేయడంలో మేటి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ తనకున్న విస్తృతమైన వ్యవస్థను, సింగపూర్ లాంటి ఖచ్చితత్వంతో కలిపి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్




సింగపూర్ పర్యటన అనుభవాలను పంచుకున్నారు. మనం 500 రకాల సేవలను అందిస్తున్నప్పటికీ సింగపూర్ లాగా వాటన్నింటినీ ఒకే చోట, సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి వాటిని సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించాలి. ఏపీ ప్రభుత్వం పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నప్పటికీ సింగపూర్ ప్రభుత్వం మాదిరి పరిశ్రమలు రాక ముందే భూమిని, మౌలిక వసతులను సిద్ధం చేసి ఉంచేలా పని చేయాలి. ఏపీలో ప్రభుత్వ శాఖలు, జిల్లా పరిపాలన పటిష్టంగా ఉన్నప్పటికీ సింగపూర్ లాగా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసేలా చూసుకుంటే మంచి ఫలితాలు దక్కుతాయి.' -అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ మంత్రి సీఎం సూచనలు: మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ, అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. సింగపూర్ లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయన్నారు. సింగపూర్ లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్ గా అభివృద్ధి చేద్దామని సూచించారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. 'నేను కాదు మనం' అనే విధానంలో ముందుకు వెళ్దాం, ఈ విధానం ఇవాళ్టీ నుంచి తనతో మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

మొదటి పేజి తరువాయి

హౌసింగ్, రెవెన్యూ అంశాలపై : లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో అదనపు తహశీల్దార్‌ను నియమించనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జిల్లా కలెక్టర్లు దానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు, నిజమైన భూ యాజమానులకు చట్టపరంగా హక్కులను కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమయ్యారు. అక్రమాలకు తావులేకుండా : ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఎక్కువ అధికారాలను కలెక్టర్లకే ఇచ్చినట్లు మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను సకాలంలో విడుదలయ్యేలా చూడాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా అర్హులకే ఫలాలు దక్కేలా చూడాలని ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్న భూవివాదాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త రిజిస్ట్రేషన్ ఆఫీసు, నల్గొండ అర్బన్, రూరల్ ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరగా మంత్రి పొంగులేటి దానికి అంగీకరించారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# తమిళనాట గవర్నర్ తీరుపై విపక్షాల అసహనం- విజయ్‌కు సపోర్ట్ గా వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో టీవీకే అధినేత, సినీ నటుడు విజయ్ గురువారం మరోసారి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. కానీ గవర్నర్ వెంటనే అంగీకారం తెలపలేదని తెలుస్తోంది. ముందుగా 118 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని నిరూపించాలని విజయ్‌కు సూచించినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై రాజ్ భవన్ నుంచి గానీ, టీవీకే నుంచి గానీ అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో విజయ్‌కు మద్దతుగా కొన్ని రాజకీయ పార్టీలు, నేతలు గళమెత్తుతున్నారు. వీసీకే చీఫ్ తొల్ తిరుమావళవన్ గురువారం గవర్నర్‌ను కలిసి, అతిపెద్ద పార్టీగా నిలిచిన టీవీకేకు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తమిళనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకుని గందరగోళం సృష్టిస్తోందని ఆరోపించారు. "టీవీకేకు ప్రజలు అతిపెద్ద పార్టీగా తీర్పు ఇచ్చారు. అందువల్ల విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలి. మెజార్టీ ఉందా లేదా అన్నది అసెంబ్లీలో తేలాలి. గవర్నర్ ముందుగానే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు చూపాలని అడగడం సరైంది కాదు" అని తిరుమావళవన్ వ్యాఖ్యానించారు. విజయ్ మద్దతు కోరుతూ తమ పార్టీకి లేఖ రాశారని, దీనిపై నిర్ణయం త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సీపీఐ డిమాండ్



సీపీఐ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. గవర్నర్ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ కోరింది. "అతిపెద్ద పార్టీగా నిలిచిన టీవీకేకు ముందుగా అవకాశం ఇవ్వాలి. ప్రమాణ స్వీకారం కంటే ముందే మెజార్టీ నిరూపించాలని అడగడం తగదు" అని సీపీఐ పేర్కొంది. సుప్రీంకోర్టు ఎస్ఆర్ బొమ్మై కేసులో ఇచ్చిన తీర్పును కూడా సీపీఐ ప్రస్తావించింది. మెజార్టీ నిరూపణ రాజ్ భవన్‌లో కాకుండా అసెంబ్లీలో జరగాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని గుర్తుచేసింది. అందువల్ల గవర్నర్ వెంటనే టీవీకేను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని డిమాండ్ చేసింది. సీపీఎం కూడా ఈ అంశంపై స్పందించింది. టీవీకే అధినేత విజయ్ తమ పార్టీకి మద్దతు కోరుతూ లేఖ పంపినట్లు సీపీఎం నేత పి. షణ్ముగం తెలిపారు. శుక్రవారం జరగనున్న పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

ఇక సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్ హాసన్ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమిళనాడు ప్రజలు ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజార్టీ ఇవ్వలేదని, కానీ టీవీకేను అతిపెద్ద పార్టీగా నిలబెట్టారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితిలో విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించకపోవడం ప్రజా తీర్పును అవమానించడమే అవుతుందని వ్యాఖ్యానించారు.

### రూల్‌బుక్ ప్రకారమే నిర్ణయం

మరోవైపు తమిళనాడు బీజేపీ మాత్రం గవర్నర్ రాజ్యాంగ నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తారని స్పష్టం చేసింది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణన్ తిరుపతి మాట్లాడుతూ, "గవర్నర్‌కు ఎలాంటి గందరగోళం లేదు. ఆయన రాజ్యాంగం, రూల్‌బుక్ ప్రకారమే నిర్ణయం తీసుకుంటారు" అని అన్నారు. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతోనే ప్రస్తుతం ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇతర పార్టీలు విజయ్‌కు మద్దతు ఇస్తే రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఇక తమిళనాడు ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే పూర్తి మెజార్టీకి కావాల్సిన సంఖ్య మాత్రం దక్కలేదు. విజయ్ గెలిచిన రెండు స్థానాల్లో ఒకదానికి రాజీనామా చేయనున్నందున అసెంబ్లీలో టీవీకే బలం 107కు తగ్గనుంది. కాంగ్రెస్ మద్దతుతో కలిపి ఈ కూటమి బలం 112కు చేరుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇంకా ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు అవసరమవుతోంది.

# ఏ ఉగ్రస్థావరం సురక్షితం కాదు- ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభం

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: పాకిస్థాన్‌లోని ఏ ఉగ్రవాద స్థావరం సురక్షితం కాదని 'ఆపరేషన్ సిందూర్' నిరూపించిందని, ఇది ముగింపు కాదని కేవలం ఆరంభం మాత్రమేనని భారత సైన్యం వెల్లడించింది. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్ ను శిక్షించడానికి, గత అర్థ శతాబ్దంలో భారతదేశం చేపట్టిన అత్యంత విస్తృతమైన పోరాట మిషన్‌గా అభివర్ణించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఏడాది పూర్తైన నేపథ్యంలో అందుకు సంబంధించిన వివిధ అంశాలను వివరిస్తూ త్రివిధ దళాల అధిపతులు జైపూర్ లో సంయుక్త పత్రికా సమావేశం నిర్వహించారు.

ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభమని వెల్లడి

ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యూహాలకు కొత్త పాఠంగా నిలిచిందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు నేటితో ఏడాది పూర్తి అయిన వేళ మాట్లాడిన జనరల్ రాజీవ్, సమాచార, నిఘా, డీఫీ, సైన్యం వంటి అన్ని విభాగాల మధ్య అద్భుతమైన సమన్వయం విజయానికి కారమణన్నారు. ఈ ఆపరేషన్‌లో బ్రహ్మోస్, ఆకాశ్‌తో సహా మరెన్నో స్వదేశీ ఆయుధాలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయన్నారు. అత్యంత తక్కువ సమయంలో ఒక సంక్షిప్తమైన ఆపరేషన్‌కు ప్రణాళిక చేసి అమలు చేశామన్నారు. ఏ ఉగ్ర స్థావరం సురక్షితం కాదని ఆపరేషన్ సిందూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చామని చెప్పారు. ప్రజలు, భద్రత, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడుకోగలదని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదని, ప్రారంభమని జనరల్ రాజీవ్ ఉద్ఘాటించారు. "ఆపరేషన్ సిందూర్ జరిగి సరిగ్గా నేటికి ఏడాది పూర్తైంది. అప్పటి డీజీఎంవోగా దీనిని కేవలం ఒక సైనిక చర్యగా మాత్రమే కాకుండా, భారత్ వ్యూహాత్మక ప్రయాణంలో ఒక కీలక ఘట్టంగా భావిస్తున్నాను. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన పాత పద్ధతులు, విధానాలను పక్కన పెట్టి ఖచ్చితత్వం, సమతుల్యత, స్పష్టమైన లక్ష్యంతో నియంత్రణ రేఖ వెంబడి, పాకిస్థాన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఇది ఒక దేశం ప్రదర్శించిన సంకల్పం, బాధ్యత, వ్యూహాత్మక సంయమనానికి నిదర్శనం."

లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్

'13 పాకిస్థానీ విమానాలను ధ్వంసం చేశాం'

ఆపరేషన్ సిందూర్ వాయుశక్తి ప్రాధాన్యాన్ని పునరుద్ఘాటించిందని అప్పటి వైమానిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్, ఎయిర్ మార్షల్ ఎ.కె. భారతి అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత బలగాలు 13 పాకిస్థానీ విమానాలను ధ్వంసం చేశాయని వెల్లడించారు. 11 ఎయిర్‌ఫీల్డ్‌లపై దాడి చేశామని, దీనికి సంబంధించిన రుజువులు అందరికీ అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. "మే 7న పాకిస్థాన్ లోని 9 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి వాటిని ధ్వంసం చేశాము. దానికి సంబంధించిన రుజువులు అందరూ చూసేందుకు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 11 ఎయిర్‌ఫీల్డ్‌లపై దాడి చేశాం. నేలపైన లేదా గాలిలో ఉన్న వారి 13 విమానాలను ధ్వంసం చేశాం. అందులో 300 కిలోమీటర్లకు పైగా రికార్డు దూరంలో ఒక అత్యంత విలువైన వైమానిక ఆస్తిని కూడా కూల్చాం." అని ఆయన అన్నారు. భారత సైనిక లేదా పౌర మౌలిక సదుపాయాలకు ఎలాంటి గణనీయమైన నష్టాన్ని కలిగించడంలో పాకిస్థాన్ విఫలమైందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ పదేపదే చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తోసిపుచ్చారు.

మహిళా స్వయం సహాయక బృందాలకు గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క

తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఈ ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు. పేదరికం వల్లే తాను నక్సలైట్లలో చేరానని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసుకున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడి కారణంగా సామాన్యులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ చూడ లేక తాను తుపాకీ పట్టానని వివరించారు. ఆ అనుభవంతోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు కల్పించాలనే సంకల్పంతో తాము పని చేస్తున్నామని మహిళా స్వయం సహాయక బృందాలకు మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు. నిర్మల్ జిల్లా జీరో ఎన్‌పీఏ సాధించిందని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ విజయలక్ష్మిని మంత్రి సీతక్క అభినందించారు. నిర్మల్ జిల్లా తరహాలోనే అన్ని జిల్లాలు వంద శాతం బ్యాంకులకు రీపేమెంట్ చేయాలని సూచించారు. బ్యాంకర్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టాలని మహిళా సంఘాలకు మంత్రి స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్'పై అమెరికా ఎందుకు ప్రకటన చేసిందో చెప్పండి?: కేంద్రానికి కాంగ్రెస్ సూటి ప్రశ్న

ఆపరేషన్ సిందూర్ తొలి వార్షికోత్సవం వేళ కేంద్ర సర్కారుపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. భారత సాయుధ దళాలకు తాను వందనం చేస్తున్నానని, అయితే ఆపరేషన్ సిందూర్‌ను, దాని దౌత్యపరమైన పరిణామాలను మోదీ సర్కారు వ్యూహాత్మకంగా నిర్వహించలేక పోయిందని ఆరోపించారు. పాకిస్థాన్ - భారత్ కాల్పుల విరమణపై తొలిసారిగా 2025 మే 10న సాయంత్రం 5.37 గంటలకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటన విడుదల చేశారని ఆయన గుర్తుచేశారు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ జోక్యం వల్లే భారత్ - పాక్ కాల్పుల విరమణ సాధ్యమైందని మార్కో రూబియో ఆనాడు చెప్పుకున్నారన్నారు. ఈ అంశంపై అమెరికా ఎందుకు ప్రకటన చేయాల్సి వచ్చిందో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని ప్రెసిడెంట్ ట్రంప్ వందలసార్లు వివిధ దేశాల్లో ప్రకటించుకున్నా, ఒక్కసారి కూడా భారత సర్కారు బహిరంగంగా తిరస్కరించలేదని ఆయన తెలిపారు. ట్రంప్‌కు మంచి స్నేహితుడైన ప్రధాని మోదీ సైతం దీనిపై స్పందించలేదని ఎద్దేవా చేశారు. ఈమేరకు జైరాం రమేశ్ ఒక ట్వీట్ చేశారు.

వ్యూహాత్మక తప్పిదాలతో ప్రారంభ నష్టాలు

"వ్యూహాత్మక తప్పిదాల కారణంగా ఆపరేషన్ సిందూర్‌లో ప్రారంభ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని 2025 మే 30న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సింగపూర్‌లో అంగీకరించారు. వెంటనే ఆ వ్యూహాత్మక పొరపాట్లను సమీక్షించుకొని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాత పాకిస్థాన్ లోపలికి చొచ్చుకెళ్లి కచ్చితత్వంతో దాడులను చేయగలిగామని సీడీఎస్ ఆనాడు చెప్పారు. ఇండోనేషియాలోని భారత ఎంబసీలో సైనిక ప్రతినిధిగా వ్యవహరించే ఒక అధికారి సైతం 2025 జూన్ 10న జకార్తాలో జరిగిన సదస్సులో కీలక విషయాలను వెల్లడించారు. భారతదేశ రాజకీయ నాయకత్వం ఏర్పర్చిన పరిమితుల వల్లే 2025 మే 7న భారత్ ఒక యుద్ధ విమానాన్ని కోల్పోయిందని ఆ అధికారి వ్యాఖ్యానించారు" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు.

చైనాకు మోదీ ప్రభుత్వం లొంగిపోతోంది

"ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా కార్యాచరణపరమైన మద్దతును అందించిందని 2025 జూలై 4న డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ తెలిపారు. పాక్‌కు కీలకమైన పరికరాలు, మందుగుండు సామగ్రితో పాటు ఇంటెలిజెన్స్ సమాచారాన్ని, శాటిలైట్ ఆధారిత సహాయాన్ని చైనా అందించిందని ఆయన వెల్లడించారు. అయినప్పటికీ లడఖ్‌లో సైనిక గస్తీ హక్కులను భారత్ కోల్పోవడం, రికార్డు స్థాయిలో చైనా నుంచి దిగుమతులు చేసుకోవడం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలను భారత్ సడలించడం వంటి చర్యలు చైనాకు మోదీ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా లొంగిపోతోందనే సంకేతాలను ఇస్తున్నాయి. ఇవి ఆందోళన కలిగించే పరిణామాలు" అని జైరాం రమేశ్ తెలిపారు.

పాక్‌ను ఏకాకి చేయలేకపోయాం

"2008 నవంబరులో ముంబయి ఉగ్రదాడి జరిగిన తర్వాత అంతర్జాతీయ సమాజంలో పాకిస్థాన్ ఏకాకిగా మారింది. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ విస్తృత దౌత్య ప్రయత్నాలు చేసినా పాకిస్థాన్ ఏకాకిగా మారలేదు.

# సంపాదకీయం

## ప్రతిపక్షమా.. నిన్ను నీవు చదువుకో!

నడుస్తున్న చరిత్రలో ఎన్నికల ప్రకరణం ఒకటి ముగిసింది. భారత ప్రజాస్వామిక ప్రతిపక్షానికి ఒక పరీక్షా ఘట్టం ప్రారంభమయింది. అవును, ప్రతిపక్షం ఆత్మశోధన చేసుకోవల్సిన సమయమిది. కఠోర సత్యాలను ఎదుర్కోవల్సిన సందర్భమిది. ప్రశ్నలు, నిస్సంశయంగా కఠిన ప్రశ్నలు, మనస్తాపం కలిగించే ప్రశ్నలు వేసుకోవల్సిన అగత్యమిది. రెండు సంవత్సరాల క్రితం లోక్‌సభ ఎన్నికలలో ప్రజల తీర్పు ఆశ్చర్యకరంగా ప్రతిపక్షానికి ఒక అవకాశాన్ని సమకూర్చింది. అయితే తదాది ఆ అవకాశం అంతకంతకూ కృశించిపోతోంది. ఇప్పుడు పూర్తిగా లేకుండా పోయింది. జాతీయ ఆధిపత్యం, సంపూర్ణ అధికారం అనే తన దీర్ఘకాలిక లక్ష్యసాధనలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రముఖ మైలురాయిని దాటింది. పశ్చిమ బెంగాల్‌ను బీజేపీ చరిత్రాత్మకంగా గెలుచుకోవడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అది బీజేపీకి ఒక గొప్ప ముందడుగు, సందేహం లేదు. అయితే వర్తమాన భారతదేశ ఎన్నికల సమగ్రతకు (ఇంకా ఏమైనా మిగిలివుంటే) అదొక తిరుగులేని తిరోగతి కూడా. ఈ చివరి రెండు మాటలలోని నామవాచకాన్ని మనసును స్థిమితం చేసుకుని అంగీకరిద్దాం; దానికి ముందున్న విశేషణం శాశ్వత నిజం కాబోదని ఆశిద్దాం, కాకుండా ఉండేందుకు సంకల్పిద్దాం. కేరళ, తమిళనాడు ఎన్నికల ఫలితాలు ఆ కఠోర సత్యం నుంచి మన దృష్టిని మళ్లించలేవు. కేరళలో జరిగిందేమిటి? పదేళ్ల క్రితం వరకూ ప్రతి ఐదేళ్లకొకసారి ఓటర్లు ప్రత్యామ్నాయ పార్టీని ఎన్నుకుంటూ ఉండేవారు. అలా కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ లేదా సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రతి ఐదేళ్లకొకసారి ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వస్తుండేవి. ఏ ఒక్క కూటమీ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చేది కాదు. 2021లో ఎల్‌డీఎఫ్ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది. 2026లో ఆ అరుదైన ఆనవాయితీకి భంగం కలిగింది. ఈసారి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చింది. అంటే కేరళ రాష్ట్ర విశిష్ట రాజకీయ సంప్రదాయం ప్రతిసారీ ప్రత్యామ్నాయ పార్టీని ఎన్నుకోవడం పునరుద్ధరణ అయింది. ఇది శుభ పరిణామమే. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల అసంతృప్తి ఈ ఎన్నికల తీర్పులో పూర్తిగా ప్రతిబింబించింది. తమిళనాడులో విజయ్ టీవీకే మహావిజయం ఆశ్చర్యకరం. వర్తమాన భారతదేశంలో నిజమైన అద్భుత రాజకీయ పరిణామమది. అయితే మరొక రాష్ట్రంలో సుసాధ్యంకాని సఫల నమూనా అది. డీఎంకే సర్వాధిపత్యం తమిళులకు వెగటు కలిగించింది. ప్రత్యామ్నాయానికి ఆరాటపడ్డారు. చీలికలతో కునారిల్లి, మళ్లీ సుసంఘటితమైన అన్నాడీఎంకే తాము కోరుకునే ప్రత్యామ్నాయ పాలననందించలేదని తమిళులు భావించారు. పైగా, తమిళనాడు రాజకీయ సంస్కృతికి విరుద్ధంగా వ్యవహరించే బీజేపీతో అన్నాడీఎంకే అంటకాగడాన్ని తమిళులు సుతరామూ అంగీకరించలేకపోయారు. ద్రావిడ భావజాలాన్ని గౌరవిస్తూ డీఎంకే రాజకీయ నమూనాకు భిన్నంగా ఉండే పార్టీని తమిళ ఓటర్లు కోరుకున్నారు. ఎమ్‌జీఆర్ స్ఫూర్తితో ఆయన బాటలో నడయాడుతూ ప్రజారంగంలోకి వచ్చిన తమ ఆరాధ్య నటుడు విజయ్ పార్టీకి పట్టంకట్టి తమిళ ప్రజలు కొత్త చరిత్రకు నాంది పలికారు. డీఎంకే తన 'రాజకీయ ప్రత్యర్థి' అని, బీజేపీ 'భావజాల విరోధి' అని స్పష్టం చేస్తూ తాను సదా పెరియార్, కామరాజ్, అంబేడ్కర్ ఆదర్శాల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తానని విజయ్ ప్రకటించడం తమిళ ప్రజలను బాగా ఆకట్టుకున్నది. తమిళ రాజకీయాల స్వతస్సిద్ధ సంప్రదాయాలకు సరికొత్త విశిష్ట ప్రతీకగా భాసిల్లిన విజయ్‌కు అధికారం అప్పగించేందుకు తమిళులకు అభ్యంతరం లేకపోయింది. పర్యవసానమే తమిళనాట పెనుమార్పు. అసోంలో బీజేపీకి లబ్ధి సమకూరేలా నియోజకవర్గాల సరిహద్దులను ఎన్నికల సంఘం మార్చివేసింది. ఆ నియోజకవర్గాల పునర్విభజన మత ప్రాతిపదికన జరిగిందన్నది ఒక చేదు సత్యం. భారతదేశ ఎన్నికల చరిత్రలో మున్నెన్నడూ సంభవించని పరిణామమది. ఆ కారణంగానే ఎవరూ ఓటు వేయకముందే పది సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. సరే, ముఖ్యమంత్రి హిమంతశర్మ వాగరిలో మతవిద్వేషం కాక మరేముంటుంది? 'మియాన్' సామాజికవర్గానికి వ్యతిరేకంగా ఆయన పేలిన అవాకులు చెవాకులను ఎన్నికల సంఘమేకాదు, సర్వోన్నత న్యాయస్థానమూ మౌనంగా వింటూ ఉండిపోయింది. మరి ప్రతిపక్షం ఏమి చేసింది? ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. పాలక పక్షంపై పోరాడేందుకు రాజకీయ సంకల్పం చూపిందా? లేదు. ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాటిపై ఆయనను నిలదీసిందా? లేదు కదా. గాయకుడు జుబిన్ గర్గ్ మరణం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక భావోద్వేగ అంశమయింది. ప్రతిపక్షం ప్రతిస్పందన ఏమిటి? సత్యశోధన చేసి ఆ గాయకుడి అభిమానులకు ఊరట కల్పించిందా? సరి సరి. పాలక పక్షాన్ని ఎదుర్కోవడంలో అసోం ప్రతిపక్షం వ్యవహరించిన వైనం ఎన్నికల్లో ఓడిపోవడం ఎలా అనే విషయానికి ఒక ప్రశస్త పాఠ్యపుస్తకం సుమా! బెంగాల్‌లో ప్రతిపక్షం అసోం విపక్షం వలే బలహీనంగా లేదు. బీజేపీకి బలమైన సవాల్ విసరలేదని మమతా బెనర్జీని ఎవరూ ఆక్షేపించలేరు. ఆమెకు ఒక స్పష్టమైన వ్యూహం ఉన్నది; దానిని పటిష్ఠంగా అమలుపరచగల సామర్థ్యమూ ఉన్నది; ఎదురులేకుండా దూసుకొస్తోన్న బీజేపీని నిలువరించగల తృణమూల్ కాంగ్రెస్ రూపేణా సంస్థాగత శక్తియుక్తులూ ఉన్నాయి. నిజమే, బెంగాల్‌లో ప్రతిపక్షాలు సమైక్యంగా లేవు. అయితే ఈ ప్రతికూల పరిస్థితి మమతకు అనుకూలతగా పరిణమించింది. వామపక్షాలు వేర్వేరుగా పోటీ చేశాయి. ఇక కాంగ్రెస్‌తో మమత పార్టీకి వాటిల్లిన నష్టం స్వల్పమైనదే. వాస్తవాలను అవును.. కఠోర వాస్తవాలను సూటిగా, నిశితంగా చూద్దాం.

## కోరితెచ్చుకున్న ఎండలివి!



ప్రస్తుత వేసవిలో మన దేశం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. వాతావరణ మార్పుల పుణ్యమాని కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి! మున్ముందు మరింత వేడిమి మనల్ని ఉక్కిరిబిక్కిరి చేయనుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మండు వేసవికన్నా ముందే వాతావరణం వేడెక్కిపోవడం, రోజుల తరబడి ఇదే పరిస్థితి కొనసాగడం, అనేక ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం దేశానికి పెనుముప్పుగా పరిణమిస్తోంది. నిజానికి అధిక వేడిమి వల్ల ఆరోగ్యం, నీరు, జీవనోపాధి, వ్యవసాయం, మౌలిక సదుపాయాలపై ఒత్తిడి పెరుగుతుంది. దాన్ని నిభాయించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో జాతీయ కార్యాచరణకు ఉపక్రమించాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక చోట్ల కర్బన ఉద్గారాలూ ఉష్ణోగ్రతలూ పెరుగుతున్నాయి. 1850-1900 సంవత్సరాల మధ్య నమోదైన సగటు ఉష్ణోగ్రత కన్నా 2025లో సుమారు 1.43 డిగ్రీల సెంటిగ్రేడ్ అధికంగా ఉష్ణోగ్రత నమోదైనట్లు ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక వెల్లడించింది. గడచిన రెండు దశాబ్దాలలో ఏటా వినియోగించిన విద్యుత్తు, ఇంధనశక్తికి 18 రెట్లు అధికమైన ఉష్ణాన్ని సముద్రాలు గ్రహించినట్లు అది విశ్లేషించింది. అందుకనే ఆర్కిటిక్, అంటార్కిటిక్ సముద్రాల్లోని మంచు రికార్డు స్థాయిలో తగ్గిపోవడం, పర్వతాలపై హిమనదాలు కరిగిపోవడం నిరాటంకంగా కొనసాగుతోంది.

### దక్షిణాసియాకు అధిక తాకిడి

ఆసియా ఖండం ప్రపంచ సగటు రేటు కంటే రెట్టింపు వేగంతో వేడెక్కిపోతోంది. 1990-2021 మధ్య ప్రపంచవ్యాప్తంగా అధిక వేడిమి వల్ల సంభవించిన మొత్తం మరణాల్లో సగానికి పైగా ఆసియాలోనే చోటుచేసుకున్నాయి. 2030 నాటికి దక్షిణాసియాలో దాదాపు 90శాతం జనాభా తీవ్రమైన వేడిని ఎదుర్కొంటారని అంచనా. భారతదేశంలో మూడొంతుల జనాభాకు నిలయమైన 57శాతం జిల్లాలు ఇప్పటికే అధిక వేడిమితో అల్లాడిపోతున్నాయి. హిమాలయ దేశాలైన నేపాల్, భూటాన్‌లలోనూ 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. భారతదేశ సగటు భూ ఉష్ణోగ్రత 1901-1930తో పోలిస్తే 2015-2024లో దాదాపు 0.9 డిగ్రీల సెంటిగ్రేడ్ మేర పెరిగింది. ఉత్తర భారతంలో కొన్ని ప్రాంతాల్లో దశాబ్దానికి సుమారు 0.2 డిగ్రీల మేర వేడెక్కింది. దేశవ్యాప్తంగా చాలాచోట్ల 'వార్మ్ డేస్' దశాబ్దానికి 5-10 రోజుల చొప్పున పెరిగాయి. గతంలో వేసవిలో కొద్దిరోజుల పాటే అతి వేడిని చవిచూసిన ప్రాంతాల్లో నేడు రోజుల తరబడి తీవ్రమైన వడగాలులు విరుచుకుపడుతున్నాయి. 2010 నాటికి ప్రపంచంలో 'తీవ్రమైన వేడిమి' వాతావరణంలో 23 శాతం జనాభా నివసించింది. ఒకవేళ ప్రపంచం రెండు డిగ్రీల సెంటిగ్రేడ్ మేర వేడెక్కితే... 2050 నాటికి ఇలాంటి బాధిత జనాభా వాటా 41శాతానికి చేరడంతో పాటు దాదాపు 379 కోట్ల మందిపై విషమ ప్రభావం చూపుతుందని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనం హెచ్చరిస్తోంది. భారతదేశంపైనా ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. శీతలీకరణ, నీటి సరఫరా, ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు, చలినీ వేడినీ తట్టుకోగల ఇళ్ల అందుబాటులో ఇండియాలో తీవ్ర అసమానతలు ఉండటమే దీనికి కారణం. మన దేశంలో నెలకొన్న తీవ్రమైన వేడి కార్మికులు, రైతులు, వృద్ధులు, పిల్లలు, వలస కూలీలు, అల్పాదాయ కుటుంబాలను బాగా దెబ్బతీస్తుంది. అధిక వేడికి శరీరం ఆర్చుకుపోయి(డీహైడ్రేషన్ జరిగి) అలసట, అవయవాలపై ఒత్తిడి, నిద్రలేమి, పని గంటల నష్టం, ఉత్పాదకత తగ్గుదల, పంట నష్టం వంటివి సంభవిస్తాయి. విద్యుత్, ఆరోగ్య వ్యవస్థలపైనా ఒత్తిడి పెరుగుతుంది. వడదెబ్బ, తీవ్ర ఉష్ణ వాతావరణం వల్ల చుట్టుముట్టే అనారోగ్యాలు నిశ్శబ్దంగానే అనేకుల ప్రాణాలను తీస్తాయి. వాతావరణం ఒక డిగ్రీ సెంటీగ్రేడ్ మేర వేడెక్కడం వల్ల సౌర ఫలకాల సామర్థ్యం 0.5శాతం, ట్రాన్స్‌ఫార్మర్ల ఆయుర్దాయం 5శాతం, పునరుత్పాదక నీటి వనరులు 20శాతం తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. మండుటెండలు, వడగాడ్పుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. న్యాయస్థానాలు సైతం ఆ దిశగా తీర్పులు వెలువరించాయి. అయితే, వేడిగాలులు అనూహ్యమైన పరిణామాలేమీ కాదనీ; ముందే ఊహించి సరైన చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర పరిస్థితులని కోర్టులు విస్పష్టం చేశాయి. రాబోయే కష్టనష్టాల గురించి తెలిసీ కూడా ప్రజలను రక్షించడంలో విఫలమవ్వడం 'జీవించే హక్కు'ను హరించడమేనని తేల్చిచెప్పాయి. కూలీలు, పేదలు, వృద్ధులు, అనారోగ్య పీడితులు, అల్పాదాయ కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిందేనని కోర్టు తీర్పులు తేల్చిచెబుతున్నాయి.

జాతీయ కార్యాచరణే కీలకం

గత వేసవిలో రాజస్థాన్ హైకోర్టు ప్రజలకు చల్లని ఆశ్రయాలను, తాగునీటి వసతులను ఏర్పాటు చేయాలనీ, ఉష్ణ బాధితులకు పరిహారం, పని గంటల విషయంలో రక్షణ కల్పించాలని ఆదేశించింది. వేడి కారణంగా సంభవించిన మరణాలకు అధికారుల జవాబుదారీతనం ఉండాలనీ, వడగాడ్పుల నుంచి రక్షణకు ఉద్దేశించిన మార్గదర్శకాలను పటిష్ఠంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. వాతావరణ వైపరీత్యాల నుంచి ప్రజలను రక్షించుకోలేకపోవడం పాలనా వైఫల్యమే. 2026-27 నుంచి వడగాడ్పులు, పిడుగులను జాతీయ విపత్తులుగా వర్గీకరించాలని 16వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు ఇండియా ప్రకటించిన 'ఎన్‌డీసీ' ప్రణాళిక- వడగాలుల నుంచి ప్రజల్ని రక్షించేందుకు ప్రాధాన్యమిస్తోంది. పలు రాష్ట్రాల్లోనూ అత్యుష్ణం నుంచి రక్షణకు ప్రణాళికలు చేపడుతున్నారు. వాటిని లోపరహితంగా అమలు చేయాలి. పట్టణ ప్రణాళికల్లో కూల్ రూఫ్‌లు, పచ్చదనం పెంపు, అత్యుష్ణ ప్రమాదమున్న ప్రాంతాల మ్యాపింగ్‌ను ప్రోత్సహించాలి. వాతావరణ మార్పులకు తోడు చెట్లను నరికేయడం, పార్కుల విధ్వంసం, ఖాళీ స్థలాల కాంక్రీటీకరణ, సరస్సులూ చెరువుల అదృశ్యం, అడ్డూఆపూ లేని నిర్మాణాలు సైతం వేడిమిని తీవ్రతరం చేస్తున్నాయి. పచ్చదనాన్ని రక్షించి, పునరుద్ధరించే బాధ్యత కేవలం ప్రభుత్వానిది మాత్రమే కాదని అందరూ గ్రహించాలి. ఈ క్రతువులో స్థానిక జన సముదాయాలు క్రియాశీలంగా వ్యవహరించాలి.

## ఎర్ర జెండా ఇక చరిత్రేనా?

భారత రాజకీయ చరిత్రలో ఒక యుగం నిశ్శబ్దంగా ముగిసింది. కేరళలో వామపక్ష ప్రజాస్వామ్య కూటమి (ఎల్‌డీఎఫ్) ఓటమితో, 49 ఏళ్ల తర్వాత దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలో లేని పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం ఓ ఎన్నికల ఫలితం కాదు.. ఒక భావజాలం, ఒక ఉద్యమం, ఒక కాలం క్రమంగా వెనుకకు జారిపోతున్న సంకేతం.. గతంలో ఎర్ర జెండా అంటే ఒక పార్టీ గుర్తు కాదు అది ఒక ఆశ, ఒక సమానత్వం, ఒక పోరాటం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ ఓటమి.. అది కేవలం ఓ ఎన్నికల ఫలితం కాదు. ఒక యుగం నిశ్శబ్దంగా ముగిసిన క్షణం. దశాబ్దాల పాటు సమానత్వం, సంక్షేమం, సామాన్యుడి హక్కుల కోసం ఎర్ర జెండా ఎగరేసిన భూమిలో, ఇప్పుడు అదే జెండా క్రమంగా కిందకు జారిపోతున్న దృశ్యం హృదయాన్ని తాకుతోంది.

### విప్లవం నుంచి వ్యవస్థకు....

1920లలో భారతదేశంలో కమ్యూనిస్టు ఆలోచనలు ప్రారంభమై, 1925లో జూ× స్థాపనతో రాజకీయ శక్తిగా ఎదిగాయి. 1964లో జూ×జూవీ విభజన జరిగినా, కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపురలో బలంగా నిలిచాయి. కేరళలో 1957లో ఈఎంఎస్ నేతృత్వంలో మొదటి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడి, తర్వాత ఖణఖీణఖీ మధ్య అధికార మార్పిడి కొనసాగింది. 2016, 2021లో ణఖీ గెలిచింది. మూడోసారి విఫలమైంది. ఇక పశ్చిమ బెంగాల్‌లో 19772011 వరకు 34 ఏళ్లు వామపక్ష పాలన సాగింది. సింగూర్, నందిగ్రామ్ వివాదాలు వారికి చేటు చేయడంతో 2011లో టీఎంసీ చేతిలో ఓడిపోయింది. ఇక త్రిపురలో 19932018 వరకు వామపక్ష ప్రభావం బలంగా ఉన్నప్పటికీ 2018లో దాన్ని బీజేపీ కూల్చేసింది. 2026లో కేరళ కూడా దూరమైంది,

### ఎందుకు వెనుకబడ్డాయి?

ఇలా ఒక్కొక్క కోట కూలిపోతూ ఇప్పుడు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అధికారం లేకుండా విధానపరమైన ప్రయోగాలు చేయడం కష్టం. కాలంతో మారని సిద్ధాంతం, ప్రపంచం గ్లోబలైజేషన్ వైపు పరుగులు తీస్తుంటే, వామపక్షాలు 1920ల భావజాలంలోనే నిలిచిపోయాయి. ఇక కొత్త తరానికి దూరం కావడం వారికి శాపమే. నాయకత్వ సంక్షోభం, పాత తరం నాయకత్వం కొనసాగుతుండగా, కొత్త తరానికి అవకాశాలు తక్కువయ్యాయి. ఆర్థిక వాస్తవాలు, చైనా, వియత్నాం వంటి కమ్యూనిస్టు దేశాలు కూడా మార్కెట్ రిఫార్మ్స్ వైపు వెళ్లాయి. కానీ భార త వామపక్షాలు ఆ మార్పును పూర్తిగా అంగీకరించలేదు. అయితే అసమానతలు, లౌకికవాదం వంటి



వామపక్ష భావాలకు సమాజంలో ఇంకా ఆదరణ ఉంది. అన్ని పార్టీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అనుసరిస్తున్న సంక్షేమ విధానాలు వామపక్ష పార్టీల ప్రభావమే సుమా!

### కేరళం ఓటమి..

కేరళలో వామపక్ష పాలన మంచి మానవ అభివృద్ధి సూచికలను సాధించింది. విద్య, ఆరోగ్యం, సంక్షేమంలో విజయాలు ఉన్నాయి. కానీ పదేళ్ల నిరంతర పాలన 'మార్పు' కోసం ఓటు వేయించింది.ఎన్నో తరాల మనుషుల కలలు, పోరాటాలు, సిద్ధాంతాలు కలిసిన వామపక్ష రాజకీయాలు ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలిచాయి. దేశంలో కమ్యూనిస్టు పాలన పూర్తిగా లేకపోవడం, రాజకీయ చరిత్రలో ఒక ఖాళీని సృష్టించింది. ఒకప్పుడు ప్రజల మనసుల్లో నిప్పులా రగిలిన ఆ సిద్ధాంతం, మళ్లీ కొత్త రూపంలో పుట్టాల్సిన అవసరం ఉందని ఈ ఓటమి చెబుతోంది. వామపక్ష పార్టీలు అధికారంలో లేకపోయినా, వారి ఆలోచనలు ఇంకా సమాజంలో ఉన్నాయి.

### భవిష్యత్తుకు మార్గాలు...

వామపక్షాలు బతకాలంటే కొత్త ఐడియాలజీ రీఫ్రేమ్ చేయాలి, యువతను ఆకర్షించాలి. డిజిటల్ యుగానికి తగ్గ రాజకీయ వ్యూహాలు ఆలోచించాలి. అలయన్స్ రాజకీయాలు భాగస్వామ్యంతో ముందుకు రావాలి. ఈ రోజు ఆ జెండా అధికార భవనాలపై ఎగరకపోయినా.. అనేక మంది మనసుల్లో అది రెపరెపలాడుతోంది. ఇప్పుడు తనను తాను కొత్తగా పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది.

## ఇరాన్ యుద్ధం ప్రపంచానికి హెచ్చరిక

కేవలం తన మాట వినటం లేదని ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని, అతని కుటుంబాన్ని దారుణంగా హతమార్చాడు అమెరికా అధ్యక్షుడు! తన చెప్పు చేతుల్లో ఉండేవాణ్ణి ఇరాన్‌కు అధ్యక్షుణ్ణి చేయలేదన్న కసితో సవాల్ చేసి మరీ ఇరాన్‌ను తగలబెడుతున్నాడు ట్రంప్. అయినా సరే ఆ గ్లోబల్ రౌడీని అడ్డుకోవడం కాదు కదా కనీసం ప్రశ్నించలేకపోతున్నాయి ప్రపంచ దేశాలు. ఐరాస కూడా కిమ్మనడం లేదు. దీన్నిబట్టి ప్రపంచం ఎంతటి ప్రమాదంలో ఉందో తెలుస్తున్నది. భారత్‌లో అత్యధిక సంపద అదానీ, అంబానీ, వేదాంత వగైరాల వద్ద పోగుపడినట్టే అమెరికాలోని అత్యధిక సంపద ఆయుధ, ఆయిల్ వ్యాపారుల వద్ద పోగుపడటం తెలిసిందే. ఆ బడా కార్పొరేట్లు రాజకీయాన్ని 'డబ్బుతో అధికారం-అధికారంతో డబ్బు' అనే చట్రంలో ఇరికించేశారు. ఎలాగంటే తమ ధన ప్రవాహం, మీడియా ప్రచారాలతో తమ లాభాల కోసం పనిచేసే పార్టీ నేతను గెలిపించుకోవడం, వాళ్ల ద్వారా తమ లాభాలను, సంపదను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడం.. ఇదే వాళ్లు రూపొందించుకున్న రాజకీయ ఆర్థిక రహదారి. భారతీయ బడా కార్పొరేట్లు, వాళ్ల చెప్పుచేతల్లోని మీడియాబీజేపీ నాయకుడు మోదీని గెలిపించుకున్నట్టే అమెరికన్ ఆయుధ, ఆయిల్ వ్యాపారులు రిపబ్లికన్ ట్రంప్‌ను గెలిపించుకున్నారు. వాళ్లు అమెరికా అధ్యక్షునికి నిర్దేశించిన కర్తవ్యాలు రెండు. ఒకటి, ఆయుధ వ్యాపారుల ఆయుధాలను విరివిగా అమ్మి పెట్టడం. రెండు, ఆయిల్ వ్యాపారులకు గల్ఫ్ దేశాల నుంచి కారుచౌకగా ఆయిల్ కొనిపెట్టడం. అందుకే ప్రపంచ దేశాల మధ్య తరచూ యుద్ధాలను ప్రేరేపిస్తూ, ఆ దేశాలకు ఆయుధాలు అమ్మటం అమెరికా అధ్యక్షుని విధుల్లో ఒకటిగా మారింది. ఉదాహరణకు, గతంలో పాక్‌ను భారత్‌పై ఉసిగొల్పి, రెండు దేశాలకూ ఆయుధాలు అమ్మింది అమెరికా. ఇటీవల ఉక్రెయిన్‌ను రష్యాపైకి, ఇజ్రాయిల్‌ను పాలస్తీనా పైకి ఉసిగొలిపి, ఆ రెండు దేశాలకు అమెరికా భారీగా ఆయుధాలు అమ్మడం తెలిసిందే. అన్య దేశాల యుద్ధాలకు వీలు కానప్పుడు అమెరికా స్వయంగా మరోదేశంపై దాడి చేసి ప్రభుత్వం తరపున ఆయుధాలను కొంటుంటాడు అమెరికా అధ్యక్షుడు. కేవలం ఆయుధాలకు కొనుగోలు కోసమే అకారణంగా ఇరాన్‌పై ట్రంప్ యుద్ధానికి దిగటమే అందుకు నిలువెత్తు నిదర్శనం. అమెరికన్ ఆయిల్




వ్యాపారుల కోసం మధ్యప్రాచ్య దేశాల నుండి కారు చౌకగా చమురును కొల్లగొట్టేందుకు అమెరికా చేస్తున్న అకృత్యాలు అన్నీ ఇన్నీ కావు. ప్రస్తుతం ట్రంప్ లక్ష్యాలు రెండు. ఒకటి, మధ్యప్రాచ్యంలో ప్రవేశానికి ముఖద్వారం వంటి ఇజ్రాయిల్‌ను మరింత బలోపేతం చేసి దానితో పాలస్తీనాను దురాక్రమింపజేసి, గ్రేటర్ ఇజ్రాయిల్ రూ పొందించడం. రెండు, తమ చమురు దోపిడీకి సహకరించని, పరోక్షంగా పాలస్తీనా దురాక్రమణకు అడ్డుపడుతు న్న ఇరాన్‌ను అణచేయడం. ఈ రెండు లక్ష్యాలు నెరవేరితే తమ చమురు దోపిడీకి ఎదురు ఉండదన్నది అమెరికా ఆంతర్యం. ఈ దురుద్దేశం, దురాలోచనలతోనే ఇరాన్ చుట్టూ ఉన్న అరబ్ దేశాలను లోబరుచుకొని 18 సైనిక స్థావరాలతో పొంచి ఉన్నది అమెరికా. రష్యా, ఇరాన్‌లు భారత్‌కు చిరకాల, విశ్వసనీయ మిత్రదేశాలు. ఉదాహరణకు, 1) హీరాకుడ్, బాక్రానంగల్ వంటి భారీ ఆనకట్టలకు, భిలాయి, రూర్కెలా ఉక్కు కర్మాగారాలకు ఆర్థిక, సాంకేతిక సాయం అందించిన ఆత్మీయ మిత్ర దేశం రష్యా. 2) బంగ్లాదేశ్ అవతరణ సమయాన పాకిస్థాన్‌కు మద్దతుగా భారత్ పైకి దూసుకొచ్చింది అమెరికా. అప్పుడు భారత్‌కు నేనున్నానంటూ ముందుకొచ్చింది రష్యా. తోకముడిచింది అమెరికా. దటీజ్ రష్యా. 3) అలాగే కాశ్మీర్ విషయంలో ప్రపంచ ముస్లిం దేశాలు పాక్‌కు మద్దతిస్తుంటే కాశ్మీర్ భారత అంతర్భాగం అంటూ ఘంటాపథంగా ప్రకటించిన ఏకైక ముస్లిం దేశం ఇరాన్. 4) క్లిష్ట సమయాల్లో డాలర్లు లేకున్నా రూపాయి మారకానికే భారత్‌కు చమురు అందించిన ఆత్మీయ దేశం ఇరాన్. జాతీయ నిఘా వ్యవస్థల ద్వారా ప్రతిపక్ష పార్టీల నేతల రహస్యాలను రికార్డు చేయించటం ద్వారా మోదీ వాళ్లను శాసించగలుగుతున్నట్టే అంతర్జాతీయ నిఘా వ్యవస్థల ద్వారా ఆయా దేశాల రహస్యాలను సమీకరించటం ద్వారా మోదీ వంటి దిగ్గజ నేతలను కూడా నోరు ఎత్తడానికే భయపడేలా చేయగలుగుతున్నారు ట్రంప్, నెతన్యాహూలు. అంతేకాదు తమకు కొరుకుడు పడని ఏ దేశాధినేతనైనా వాళ్ల స్వదేశంలోనే హతమార్చ గలిగే భయంకర విధ్వంసకారులయ్యారు ట్రంప్ నెతన్యాహూలు. అయితే ఈ పాపము కేవలం వాళ్లదే కాదు. వాళ్లని అలాంటి అనివార్య దుస్థితికి నెట్టేసిన ఆయుధ, ఆయిల్ బడా కార్పొరేట్లది కూడా. అభినవ ముసోలిని, హిట్లర్‌లా వ్యవహరిస్తున్న నెతన్యాహూ, ట్రంప్‌లు భీకర విధ్వంసాలకు పాల్పడుతూ ప్రపంచ ప్రజల చేత ద్వేషింపబడుతున్నారు. ఈ అనివార్య దుస్థితికి నెట్టివేయబడటం వెనుక ఉన్న హెచ్చరిక ఒకటే. దేశాధినేతలు ధనాన్ని కొద్ది మంది వద్ద కేంద్రీకరించే కార్పొరేటీకరణ దిశగా పాలన కొనసాగించడం సరికాదు. అలా చేస్తే బడా కార్పొరేట్లు అకారణ యుద్ధాలకు, విధ్వంసాలకు పాల్పడక తప్పని దుస్థితికి దేశాన్ని నెట్టేస్తారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

దేశ సేవలో అల్లూరి సీతారామరాజు గారి త్యాగాలను స్మరించుకున్న పోలీస్ శాఖ.

యువత దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపు.



తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 07 :** అమరవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి వర్ధంతి సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకటరావు గారు (పరిపాలన), శ్రీ రవి మనోహరచారి గారు (శాంతిభద్రతలు), శ్రీ శ్రీనివాసరావు గారు (సాయిధ దళం), ఎస్‌బి డీఎస్పీ శ్రీమతి గీతా కుమారి గారు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు గారు చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు



## పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష లిఅనంతపురము జిల్లా

### ఆర్టీఈ చట్టం 12(1) సి ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాల

రెండో విడత లాటరీ ఫలితాలు విడుదల

రెండో విడత లాటరీలో అనంతపురం జిల్లాలో 377 మంది విద్యార్థులకు సీట్లు కేటాయింపు

అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 07 :** బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు (ఆర్టీఈ) చట్టం 12(1) సి ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలకు సంబంధించి రెండో విడత లాటరీ ఫలితాల తుది జాబితా విడుదల చేసినారు. రెండో విడత లాటరీలో 5 కిలోమీటర్ పరిధిలో ఉన్న 377 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థుల సమాచారం తల్లిదండ్రుల మొబైల్ నంబర్లకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడంతో పాటు, వెబ్సైట్ లో అందుబాటులో ఉంటాయన్నారు. పాఠశాలలకు కేటాయించిన విద్యార్థులు విద్యార్థి, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డ్, ఆదాయ, కుల, విద్యార్థి పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలతో 16.05.2026 వ తేదీ లోపు సంబంధిత పాఠశాలలకు వెళ్లి తమ ప్రవేశాలను నిర్ధారించుకోవచ్చు. పూర్తి వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 18004258599 సంప్రదించవచ్చు. సంబంధిత పాఠశాల యాజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి అడ్మిషన్లు ఇవ్వాలని తెలిపారు. సరైన కారణం లేకుండా పాఠశాల యాజమాన్యాలు అడ్మిషన్లు నిరాకరిస్తే, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల యాజమాన్యాలకు సందేహాలు ఉంటే సంబంధిత ఎంఈవోలను సంప్రదించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనంతపురం మరియు అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష అనంతపురం

## మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై సీఎం దిశానిర్దేశం




అమరావతి, **ఆంధ్రజననాడు,మే 07 :** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ, అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. సింగపూర్ లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయి. సింగపూర్ లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్ గా అభివృద్ధి చేద్దాం. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలి. నేను కాదు మనం అనే విధానంలో ముందుకు వెళ్దాం... ఈ విధానం ఇవాళ్టి నుంచి నాతో మొదలవుతుంది.

## మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహణ.

- మహిళా భద్రతకు సంబంధించిన పలు ముఖ్యాంశాలపై అవగాహన.
- మహిళల రక్షణతో పాటు సైబర్ నేరాల నివారణపై కీలక సూచనలు.
- అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి.




తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 07 :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా పిచ్చాటూరు మండలంలో మహిళా భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పుత్తూరు డీఎస్పీ గారు అధ్యక్షత వహించి మహిళల భద్రతకు సంబంధించిన పలు ముఖ్యాంశాలపై వివరించారు. సమాజంలో మహిళలు భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, తమపై ఎటువంటి వేధింపులు, అనుమానాస్పద సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని డీఎస్పీ గారు సూచించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ



అందుబాటులో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా పరిచయాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొని మహిళా భద్రతకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# చమన్ కుటుంబం, పరిటాల కుటుంబం వేర్వేరు కాదు

మా రెండు కుటుంబాలు పడిన బాధలు ఎవరూ చూడలేదు

చమన్ సాబ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత భావోద్వేగం

కొత్తపల్లి చమన్ ఘాట్ వద్ద నివాళులర్పించిన సునీత, శ్రీరామ్,సిద్ధార్థ

చమన్ లేని లోటు మాకుటుంబానికి ఎప్పటికీ ఉంటుందన్న సునీత, శ్రీరామ్



రాప్తాడు రామగిరి : చమన్ కుటుంబం, పరిటాల కుటుంబం వేర్వేరు కాదని.. మేము ఎప్పటికీ ఒక్కటేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్రుని ఆప్త మిత్రుడు, మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ 8వ వర్ధంతి కార్యక్రమాన్ని రామగిరి మండలం ఆర్.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, రవి రెండవ తనయుడు సిద్ధార్థ పాల్గొన్నారు. చమన్ సతీమణి రమీజా, కుమారుడు ఉమర్ తో కలిసి చమన్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారీస్థాయిలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిటాల రవి, చమన్ అన్నదమ్ముల కంటే ఎక్కువగా ఉండేవారన్నారు. ఏ కష్టం వచ్చినా, నష్టం వచ్చినా ఇద్దరూ కలిసే



ఉండేవారన్నారు. పరిటాల రవీంద్ర మరణం తర్వాత మేము పడిన బాధలు అన్నీ ఇన్నీ కావన్నారు. అప్పట్లో చమన్ అజ్ఞాతంలో ఉన్నప్పుడు ఆకుటుంబం కూడా అలాగే ఇబ్బందులు పడిందన్నారు. చమన్ ఎక్కడ ఉన్నా మా కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకునేవారన్నారు. మా రెండు కుటుంబాలు దాదాపు పదేళ్ల పాటు పడిన బాధలు చాలా మందికి తెలియవన్నారు. నాతో పాటు రమీజా భర్తల్ని కోల్పోయి చాలా ఇబ్బందులు చూశామన్నారు. ప్రస్తుతం చమన్ కుమారుడు ఉమర్ ఎంతో కష్టపడి వైద్య విద్య పూర్తి చేయడంతో పాటు రాజకీయాల్లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారని శ్రీరామ్ పేర్కొన్నారు. శ్రీరామ్,ఉమర్ ఇద్దరు భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాల్లో చూడాలన్నదే తమ ఆశ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మావోద్వేగంతో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, పరిటాల రవీంద్ర, చమన్ సాబ్,అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# నకిలీ పత్రాలతో ఉద్యోగం పొందిన వారిని తొలగించండి

నకిలీ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

యూనివర్సిటీలో చదువుతూ నకిలీ సర్టిఫికెట్లను పొందిన వారి అడ్మిషన్ను రద్దు చేయాలి

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జెఎన్టియు విసి కార్యాలయం ఎదుట ధర్నా




అనంతపురం :అనంతపురం జిల్లా జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ లో అక్రమ ఉద్యోగాలపై విచారణ జరిపించాలని జేఎన్టీయూ వీసీ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం వీసీ గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అనంతరం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగం లైబ్రరీని అక్రమ పద్ధతులలో దొంగ సర్టిఫికెట్లు నియమించి విద్యార్థిని ఇంకా ఎస్కే యూనివర్సిటీలో ఎంఎల్ఐసీ డిపార్ట్మెంట్లో విద్యను అభ్యసిస్తున్నప్పటికీ కోర్సు పూర్తి చేసుకున్నట్టు సర్టిఫికెట్ పుట్టించి వాటి ద్వారా ఏజెన్సీ రూపంలో ఔట్సోర్సింగ్ జాబును కట్టబెట్టడం జరిగిందని పేర్కొన్నారు.. ఒక ఉద్యోగం ఇచ్చేటప్పుడు విద్యార్థి పెడుతున్నటువంటి సర్టిఫికెట్లు ఒరిజినలా లేదంటే ఫోర్జరీ సంతకాలు పెట్టారా అనేది విచారణ జరపకుండా డైరెక్ట్ గా ఉద్యోగం జాయిన్ చేసుకోవడం సరైనది కాదని కనీసం ఉద్యోగం పొందేటప్పుడు రిజిస్టర్ గారు సర్టిఫికెట్లు ఒరిజినల్వా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కోర్సు పూర్తయినట్టు సర్టిఫికెట్లు ఫోర్జరీ చేసినటువంటి వారి పైన విచారణ జరిపించి చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. పీజీ చదువుతున్న అభ్యర్థికి లైబ్రరీ అసిస్టెంట్ పోస్ట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఓటిపిఆర్ఐ లో లైబ్రరీ అసిస్టెంట్ ఉద్యోగం అవసరమని సంచాలకులు వీసీకి అభ్యర్థించారు సంచాలకుల అభ్యర్థన మేరకు జేఎన్టీయూ ఉన్నత అధికారులు నియామకానికి అనుమతి ఇచ్చారు. అక్కడ పోస్ట్ కాళీ ఉంది దాన్ని ఫుల్ చేయడం సరైనదే కానీ అక్రమ సర్టిఫికెట్లు పెట్టి దొంగ దారిన ఉద్యోగం పొందడం సరైనది కాదని. కరువు జిల్లా అనంతపురం జిల్లాలో ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి విద్యను అభ్యసిస్తూ పక్క జిల్లాలకు వెళ్లి చదువుకొని నోటిఫికేషన్లు పడితే మేము ఉద్యోగం పొందాలని ఆశతో ఒకవైపు విద్యార్థి నిరుద్యోగులు ఎదురుచూస్తూ ఉంటే కొంతమంది వ్యక్తులు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కానీ చిన్న చిన్న ఉద్యోగాలు కానీ ఫోర్జరీ సంతకాలు పెట్టిచ్చి పాస్ అయినట్టు సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలకు పొందుతావున్నారు. ఫోర్జరీ సంతకాలు చేసినటువంటి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు తక్షణమే ఈ సంఘటన పైన విచారణ జరిపించాలని జేఎన్టీయూ విసి గారిని కోరారు. సర్టిఫికెట్లు ఒరిజినల్ డూప్లికేట్ వ్యా అని చూడకుండా ఉద్యోగం ని ఇచ్చిన కార్తికేయ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృధ్వి, పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కేశవ గౌడ్, బీసీ యువజన అధ్యక్షులు మనోజ్ కుమార్, వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్కేయూ హేమంత్ కుమార్, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పరిశ్రమలు,భూములు కాజేయడానికా?ఉద్యోగాలు కల్పించడానికా?



అనంతపురం : కరువు నేలపై పడిన కబేలాలను తినడానికి వస్తున్న రాబందుల్లాగా,బడా బడా పారిశ్రామికవేత్తల ముసుగులో కూటమి ప్రభుత్వం ఎడారి ప్రాంతమైన రాయలసీమకు పరిశ్రమల పేరుతో భూములు కాజేయడానికి వస్తున్నది.ఈ సీమను బాగు చేయడానికో,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికో కాదు. సోలార్,విండ్,యుద్ధ విమానాల తయారీ,కియా లాంటి పరిశ్రమలను నెలకొల్పాలనే పేరుతో విచ్చలవిడిగా భూములను కారు చౌకగా కొట్టేసి, పారిశ్రామికవేత్తలు బిలినియర్లుగా మారడానికి, సందులో సడే మియా అన్నట్లు పరిశ్రమలు నెలకొల్పే హద్దులను ముందుగానే పసిగట్టిన అధికారంలో ఉన్న పెద్దలు చుట్టుపక్కల భూములను ముందస్తుగా కారు చౌకగా కొని, పరిశ్రమలు నెలకొల్పిన తరువాత అధిక ధరలకు అమ్ముకొని కోటీశ్వరులుగా మారడానికి మాత్రమే వస్తున్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి,ఇక్కడ నిరుద్యోగ సమస్యను తీర్చడానికే పరిశ్రమలు వస్తుంటే ఇప్పటికే వచ్చిన పరిశ్రమల వల్ల ఎవరికి,ఎంత లబ్ధి చేకూరిందో చెప్పగలరా?కియా పరిశ్రమ వస్తే ఈ జిల్లా రూపురేఖలు మారిపోతాయని ఊదర గొట్టారు,కానీ ఇప్పటివరకు భూములు కోల్పోయిన రైతులకు,తగినంత నష్టపరిహారం,ఇంటి కొక్క ఉద్యోగం ఇచ్చింది లేదు,ఈ జిల్లా నిరుద్యోగులకు క్లాస్ వన్ ఉద్యోగం ఒక్కటీ వచ్చింది లేదు.కేవలం నాలుగో తరగతి ఉద్యోగాలు స్వీపర్లు,క్లీనర్లు,మెకానిక్ పనులు మాత్రమే అరకొరగా దక్కాయి.క్లాస్ వన్ ఉద్యోగాలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోయాయి. ప్రస్తుతం మరలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ప్లాంట్లు,యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు పేరుతో వందల ఎకరాలను కంపెనీలకు అప్పజెప్పడంతో పాటు,ప్రభుత్వ రాయితీలు,మౌలిక వసతుల కల్పనకు సిద్ధమవుతున్నాయి.అయితే ఇన్ని చేస్తున్న ప్రభుత్వాలు రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు గాను కేవలం 32 వేల ఉద్యోగాలు మాత్రమే వస్తాయని చెబుతున్న తరుణంలో రాయలసీమలో కొత్తగా పరిశ్రమలు నెలకొల్పడం వల్ల ఎంతమందికి,ఉద్యోగాలు వస్తాయి,వలసలు ఏ మేరకు ఆపగలరు,భూములు కోల్పోయిన రైతులకు జరిగే లాభం ఏమిటో శ్వేత పత్రం విడుదల చేయాలి. రాయలసీమలో ఇప్పటికే పరిశ్రమలకు,వివిధ ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇవ్వకపోగా, సవత తల్లి ప్రేమతో అమరావతిలో ఎకరా భూమికి కోటి రూపాయలు చెల్లిస్తుంటే ఇక్కడ మాత్రం పది లక్షలు 20 లక్షలు చెల్లించడం ప్రాంతీయ దురభిమానం కాదా? అన్నది ఇక్కడి ప్రశ్న. ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమలు అవసరమే,అయితే అవి ఆ ప్రాంత ప్రజలకు ఉపయోగపడాలే కానీ ఆత్మహత్యలకు,వలసలు వెళ్ళిపోయేందుకు కాదు అన్న సత్యాన్ని ప్రభుత్వాలు గ్రహిస్తే మంచిది,లేకుంటే ఈ ప్రాంత ప్రజల తిరుగుబాటు తప్పదు. కె.వి రమణ, జోనల్ అధికార ప్రతినిధి, అనంతపురం.

# చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్...

రెండు కేసులకు సంబంధించిన దొంగ సొత్తు రూ.10 లక్షల నగదు స్వాధీనం.

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన గోరంట్ల సి.ఐ బోయ.శేఖర్



పెనుకొండ/గోరంట్ల : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల పోలీసులకు కీలక విజయం లభించింది. రెండు చోరీ కేసులకు సంబంధించి అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి రూ.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు గోరంట్ల అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.శేఖర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాలతో, పెనుకొండ ఎస్డీపీవో యు.నరసింగప్ప పర్యవేక్షణలో గోరంట్ల సీఐ బి.శేఖర్ నేతృత్వంలో ఎస్సై రామచంద్ర, డబ్ల్యూఎస్సై జె.నిర్మల, క్రైమ్ సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన నిందితులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన నిందితులు రావుల ఆనంద్ , అనకాపల్లి జిల్లా గుమ్మడి సురేష్ అలియాస్ సూరి , విజయనగరం జిల్లా నంబారు సుధీర్ , విజయనగరం జిల్లా కోరుకొండ త్రిమూర్తులు , అనకాపల్లి జిల్లా నిందితుల నేపథ్యం పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. వీరిపై విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో ఇప్పటికే పలు దొంగతనాలు, గొడవ కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు. జైలుశిక్ష అనంతరం విడుదలైన వీరు కలిసి గోరంట్ల పరిసర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. కేసుల వివరాలు : 02-04-2024: గోరంట్లలో చైతన్య స్కూల్ ఎదురుగా పార్క్ చేసిన స్కూటీ డిక్కీలో ఉంచిన రూ.5.90 లక్షల నగదు చోరీ. 14-07-2025: వాసవీ కళ్యాణ మండపం ఎదుట కారు అద్దాలు పగులగొట్టి కారులో ఉన్న రూ.7 లక్షల నగదు అపహరణ. స్వాధీనం చేసుకున్న నగదు జతీ.చీశీ.115/2025 కేసులో రూ.6 లక్షలు, జతీ.చీశీ.92/2024 కేసులో రూ.4 లక్షలు, మొత్తంగా రూ.10 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దొంగలను అరెస్టు చేసిన గోరంట్ల సీఐ బి.శేఖర్, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అభినందించారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి



పుట్టపర్తి : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో మన్యవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. డిఆర్ఓ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్య నారాయణ రెడ్డి, ఎఓ సక్సేన, జిల్లా పర్యాటక, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా పర్యాటక మేనేజర్ ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంధీ పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఈ కేవైసీ పూర్తి చేయాలి - జెసి

పుట్టపర్తి : శ్రీ సత్య సాయి జిల్లాలోని రేషన్ కార్డుదారులు ఈ-కేవైసీ పూర్తి చేసుకొని వారు వెంటనే ఈ-కేవైసీ చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇంకా 68, 483 మంది రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. అర్టీవోలు, తహశీల్దారులు, ఏ ఎస్ వో, సివిఎస్ డీటీలు తమ పరిదిలో వీఆర్వోలు, ఎఫ్ పిఎస్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారి చేసి పెండింగ్ లో ఉన్న వారి ఈ-కేవైసీ లను ఈ పోస్ లేదా జి ఎస్ డబ్ల్యూ ఎస్ మొబైల్ యాప్ ద్వారా త్వరిగతిన పూర్తిచేయించాలని ఆదేశించారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణి జరుతోందని కర్డుదారులు తమకు సమీపంలో వున్న రేషన్ దుకాణాలకు వెళ్లి వెంటనే ఈ-కేవైసీ చేయించుకోవాలని జెసి ఆ ప్రకటనలో కోరారు.

## విమానాల తయారీ కేంద్ర స్థలాన్ని పరిశీలించిన - డిఆర్ డివో సిబ్బంది



పుట్టపర్తి : స్వదేశీ సాంకేతికతో రూపొందించే యుద్ధ విమానాల తయారీ కేంద్రం భూ పరిశీలన కార్యక్రమాన్ని డిఆర్డిఓ అధికారులు గురువారం సందర్శించారు. డి ఆర్ డి ఓ స్పెషల్ జాయింట్ సెక్రటరీ మీరా మెహతా బెంగళూరు నుండి నేరుగా రోడ్డు మార్గాన పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. తొలుత శ్రీ సత్య సాయి విమానాశ్రయాన్ని పరిశీలించారు. అందులోని రన్వే పాయింట్, చుట్టూ ఫెన్సింగ్ తదితర ప్రదేశాలను విమానాశ్రయంలో కలయ తిరిగి పరిశీలించారు. అనంతరం పుట్టపర్తి విమానాశ్రయం పక్కనే బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో డి ఆర్ డి ఓ రైతుల నుండి తొలుత సేకరించిన 200 ఎకరాల భూమిని పరిశీలించారు. మొదటి దశలో 15 వేల కోట్లు పెట్టుబడితో పరిశ్రమలు స్థాపించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కేంద్రం భూమి పూజ ఈ నెల 15న చేపట్టనున్నారు. దీనికి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి, విమానయాన శాఖ మంత్రి రానున్న తరుణంలో ఈ పరిశీలన నిర్వహించినట్లు తెలిసింది. అనంతరం పుట్టపర్తి విమానాశ్రయంలో ఎయిర్ ఫోర్స్ సిబ్బంది, జిల్లా జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని డిఆర్ డివో అధికారులు నిర్వహించారు. ఆ వివరాలను వారు గోప్యంగా ఉంచారు. ఈ సందర్భంగా ఆమె వెంట శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటోకు ప్రయాణికులకు రక్షణగా పోలీస్ క్యూఆర్ కోడ్.

### పత్తికొండ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయన్న.




పత్తికొండ : కర్నూలు జిల్లా, ఎస్పీ మరియు పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆదేశాలు మేరకు పత్తికొండ పట్టణంలోని ఆటోలకు పత్తికొండ పట్టణంలోని ఆటోలన్నింటికీ పత్తికొండ సీఐ జయన్న క్యూ ఆర్ కోడ్ కలిగిన స్టికర్ ను ప్రతి ఒక్క డ్రైవర్ ఆటోకు తగిలించాలని ఈ క్యూఆర్ కోడ్ వలన ఆటోలోప్రయాణించే ప్రయాణికులకు ఎంతో రక్షణగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు కూడా భద్రత కలిగి ఉంటుందని సీఐ జయన్న తెలియజేశారు. అనంతరం పట్టణంలో ఉన్న ఆటోలకు క్యూఆర్ కోడ్ కలిగిన స్టిక్కర్ను అతికించారు. ప్రయాణికులు క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## వేసవి సెలవులకు ప్రజల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు నడపాలి - డి పి టి ఓ



పుట్టపర్తి : పుట్టపర్తి జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ కార్యాలయంలో డిపో మేనేజర్లు, ట్రాఫిక్, గ్యారేజ్, పర్సనల్ అకౌంట్స్ విభాగాల సూపర్వైజర్లతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సెలవుల సందర్భంగా డిపోలోని అన్ని సర్వీసులను, అవసరం మేరకు అదనపు బస్సులను ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ఫెయిల్యూర్ లేకుండా బస్సులను నడపాలని డిపో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి డిపోను ఆదాయాన్ని పెంచే దిశగా టిక్కెట్ల అమ్మకాలు, లాజిస్టిక్స్, స్టాల్స్, పర్యాటక సేవల ద్వారా నష్టాలను తగ్గించి పని చేయాలన్నారు. సిబ్బంది అందరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకొనేలా డిపో మేనేజర్లు వారిని ప్రోత్సహించాలని తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ నిబ్బందికి ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలు నివారించాలన్నారు. ప్రతి స్టేజ్ లలో బస్సులు సక్రమంగా ఆవి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, స్టేజలలో బస్సులు ఆపడం లేదని ప్రయాణికుల నుండి ఏవైనా ఫిర్యాదులు వస్తే వెంటనే సదరు కండక్టర్, డ్రైవతలపై తగిన క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బస్సులలో దివ్యాంగులకు కేటియించిన సీట్లను కండక్టర్, డ్రైవర్లు తప్పనిసరిగా దివ్యాంగులే కూర్చునేలా చూడాలని తగిన చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్లను ఆదేశించారు. అన్ని బస్టాండ్లలో త్రాగు నీరు, శుభ్రమైన టాయిలెట్లు, ప్రయాణికులు కూర్చోడానికి కుర్చీలు, ఫ్యాన్లు, ఛార్జింగ్ పాయింట్లు మొదలగునవి ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్లకు తగిన సూచనలను ఇచ్చారు. డిపో మేనేజర్లు, గ్యారేజ్ సూపర్వైజర్లకు కి ఎం పి ఎల్ ను పెంచి, బ్రేక్ డౌన్లను తగ్గించి, ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు, ట్రాఫిక్, గ్యారేజ్ సూపర్వైజర్లు, డిపిటివో ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధి నిరోధకులు వైయస్సార్సీపి నాయకులే - ఎమ్మెల్సీ




పుట్టపర్తి : రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్నామని కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్న వైసిపి నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు. గురువారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రశాంతి గ్రామ్ లోని జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, కొంతమంది వైసీపీ నాయకులు పనిగట్టుకునీ రాయలసీమకు ద్రోహం చేస్తున్నారని విష ప్రచారం చేస్తున్నారని వారికి అభివృద్ధి కనపడలేదని ప్రశ్నించారు. సత్య సాయి, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో పలు ప్రాజెక్టులను వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాగానే పనులు నిలిపి వేసిందని అలాంటివారు రైతుల కోసం ధర్నాలు రాస్తారోకోలు చేస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిని అడుగుతున్న ముదుగుబ్బ మండలం జిల్లేడు గుంట ప్రాజెక్ట్ కు తట్టెడు మన్ను వేసి పనులు చేశారని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. ఇవే కాక రాష్ట్రవ్యాప్తంగా 150 కి పైగా చిన్న చిన్న ప్రాజెక్టులను అడ్డుకొని రాష్ట్రాన్ని నాశనం చేసిందని తెలిపారు. లోకేష్ పాదయాత్ర సమయంలో మిషన్ రాయలసీమ అనే కార్యక్రమం ద్వారా ప్రాజెక్టులు పూర్తి చేయడానికి మేధావులు, ప్రజాసంఘాలు, ఇంజనీర్లతో అభిప్రాయాలు తీసుకొని సన్నాహాలు చేసి వాటిని అభివృద్ధి చేస్తూ ఉంటే ఓర్వలేక వైఎస్ఆర్ సీపీ నాయకులు విషం చిమ్ముతున్నారని తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో 2019 సంవత్సరంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిఎన్ని ఎకరాలకు నీరు ఇచ్చిందో అప్పటినుండి 2024 ఎన్నికల వరకు ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదనీ, ఒక సెంటీమీటర్ కాలువ తోవ్వలేదని తెలిపారు. అదనంగా ఇచ్చి ఉంటే నేను నా ఎమ్మెల్సీ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. హెచ్ ఎల్ ఎన్ ఎస్, జి ఎల్ ఎన్ ఎస్ కాలువ త్రవ్వకాలకు టెండర్లు పిలిచి 5వేల కోట్ల రూపాయలు దండుకొని దోపిడీ చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎవరి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో తెల్చుకోవడానికి మేము సిద్ధమని మీరు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమకోటి ఆదినారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి రమేష్, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు మురళి, ప్రొఫెషనల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ పాండు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళ రాజకీయంలో 'పీట'ముడి

తమిళనాడు రాజకీయం రసకందాయంలో పడింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ, కూటమికి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడింది. 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీలో సినీ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలిచి మెజారిటీకి చేరువయింది. స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకే కూటమి 73 స్థానాలకు పరిమితం కాగా, పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకే కూటమి 53 స్థానాలు గెలుచుకున్నది. ఈ మూడింటిలో ఏవో రెండు పార్టీలు కలిస్తే తప్ప ప్రభుత్వఏర్పాటుకు అవకాశం లేదు. ఎవరికి వారే భీష్మించుకొని కూర్చోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఆగిపోయింది. గవర్నర్‌ను విజయ్ సంప్రదించినా ఫలితం దక్కలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటే మ్యాజిక్ ఫిగర్ సభ్యుల మద్దతు తప్పనిసరి అని గవర్నర్ స్పష్టంచేశారు. బెంగాల్‌ను మించిన సంచలనానికి కేంద్ర బిందువైన తమిళనాడులో సీఎం పీఠం ఎవరిది అనే తీవ్ర ఉత్కంఠ దేశవ్యాప్తంగా నెలకొన్నది. బీహార్‌లో 2005 ఎన్నికల్లో జేడీయూ, ఆర్జేడీ, ఎల్‌జేపీలో ఏ పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ దాటలేదు. దీంతో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన నెలకొన్నది. తాము ఎవరికీ మద్దతిచ్చేదేలేదని మూడు పార్టీల నేతలు భీష్మించుకున్నారు. అప్పుడు యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ బుజ్జగించినా ఎవరూ వినలేదు. విధి లేని పరిస్థితుల్లో గవర్నర్ బూటాసింగ్ రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారు. అసెంబ్లీ రద్దు చేశారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. ప్రతిష్టంభన పేరుతో అసెంబ్లీని రద్దు చే యడం అప్రజాస్వామికమని సుప్రీంకోర్టు తప్పుపట్టింది కానీ అప్పటికే రద్దయిన అసెంబ్లీ పునరుద్ధరించలేదు. ఆరునెలలకే అసెంబ్లీ ఎన్నికలు జరిగి జేడీయూ అధికారంలోకి వచ్చింది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం గవర్నర్ తొలుత మెజారిటీ సాధించిన పార్టీకి లేదా ప్రీపోల్ సంకీర్ణానికి అవకాశం ఇవ్వాలి. లేదా ఎన్నికల తర్వాత ఏర్పడ్డ సంకీర్ణానికి అవకాశం ఇచ్చి బలపరీక్షకు పురమాయించాలి. సర్వసాధారణంగా జరుగుతున్న తంతు అది. ఎన్నికల్లో ఎవరికీ మెజారిటీ రాని సందర్భంలో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆహ్వానించ వచ్చునా లేదా అన్న విషయంలో మాత్రం గవర్నర్లు ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క విధంగా వ్యవహరిస్తున్నారు. 2016 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ 21ని అందుకోలేదు. కాంగ్రెస్ 17, బీజేపీ 13 సీట్లను గెల్చుకున్నాయి. అతిపెద్ద పార్టీగా అవతరించిన కాంగ్రెస్‌ను కాదని మిత్రపక్షాల సహకారంతో ముందుకొచ్చిన బీజేపీకి ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అవకాశమిచ్చారు. ఎన్నికల అనంతరం ఏర్పడ్డ బీజేపీ కూటమిని గవర్నర్ ప్రభుత్వానికి ఆహ్వానించిన ఈ వివాదం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. బలపరీక్షకు వేదిక అసెంబ్లీ కాబట్టి అక్కడే తేల్చుకోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తుదకు మనోహర్ పారికర్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం బలం నిరూపించుకుంది. 2018 కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 104, కాంగ్రెస్‌కు 78, జేడీఎస్‌కు




38 సీట్లు వచ్చాయి. మ్యాజిక్ ఫిగర్ అయిన 113ను ఎవరూ చేరలేకపోయారు. కాంగ్రెస్, జేడీఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చినప్పటికీ పెడచెవిన పెట్టిన గవర్నర్ విజుభాయ్ బీజేపీ పక్ష నేత యడ్యూరప్పను ఆహ్వానించారు. బల నిరూపణకు 15 రోజుల సమయాన్ని ఇచ్చారు. ఈ వివాదం కూడా సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. యడ్యూరప్ప ప్రమాణ స్వీకారాన్ని సుప్రీం అడ్డుకోలేదు కానీ బల పరీక్షకు గవర్నర్ ఇచ్చిన వ్యవధిని మూడు రోజులకు కుదించింది. బలనిరూపణకు ముందే యడ్యూరప్ప రాజీనామా చేశారు. కాంగ్రెస్, జేడీఎస్ సంకీర్ణం గద్దెనెక్కింది. స్వల్ప కాలవ్యవధిలోనే గోవా కర్నాటక గవర్నర్లు ప్రభుత్వ ఏర్పాటు విషయంలో పరస్పర విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం దేశవ్యాప్త చర్చకు దారితీసింది. 1998 ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కల్యాణ్‌సింగ్, 2005 జార్ఖండ్‌లో శిబుసోరెన్, 2016లో ఉత్తరాఖండ్‌లో హరీశ్‌రావత్ సీఎంలుగా బలపరీక్షల సమయం లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వ ఏర్పాటు వ్యవహారం గవర్నర్ స్థాయిలోనే సద్దుమణుగుతుందా లేక సుప్రీంకోర్టు వరకు వెళ్తుందా చూడాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 నిబంధన ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. గవర్నర్ అభీష్టం ఉన్నంతకాలం వారు పదవిలో ఉంటారు. ఈ మేరకు గవర్నర్‌లు అంతా ఒకే రీతిన వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో హంగ్ ఏర్పడితే ముందుగా ఎవరిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలన్న విషయంలో ఒక పద్ధతి లేకుండా పోయింది. అక్కడే గవర్నర్ల విచక్షణాధికారం రూపుమార్చుకొని ఇష్టారాజ్యంగా అవతరించింది. ఫక్తు రాజకీయనేతలను గవర్నర్లుగా నియమించడం మొదలయ్యాక విచక్షణాధికారం వికృతరూపం దాల్చింది. బిల్లులు ఆమోదించే విషయంలో గవర్నర్లకు ఒక కాలవ్యవధిని నిర్దేశించిన సుప్రీంకోర్టు.. ఎన్నికల్లో ఒక పార్టీకి లేదా ఒక కూటమికి మెజారిటీ రానప్పుడు, మ్యాజిక్ ఫిగర్‌కు సరిపోయే బలాన్ని సంతరించుకొని, ఎన్నికల అనంతర కూటములేవీ ముందుకు రానప్పుడు, అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలా వద్దా అనే విషయంలో ఒక స్పష్టత ఇస్తే తమిళనాడు వంటి వివాదాలు భవిష్యత్తులో తలెత్తవు. ఆ దిశగా కేంద్రం రాజ్యాంగ సవరణ చేస్తే మరీ మంచిది. అంతేగాని ప్రతిష్టంభన ఏర్పడిందన్న సాకుతో ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించడం అప్రజాస్వామికమే అవుతుందని సుప్రీంకోర్టు 20 ఏండ్ల క్రితమే బిహార్ అసెంబ్లీ రద్దు, రాష్ట్రపతి పాలన విధింపు కేసులో స్పష్టం చేసింది. తమిళనాడు విషయానికొస్తే విజయ్ నేతృత్వంలోని టీవీకేకు ప్రజలు పట్టం కట్టారన్నది స్పష్టం. అయితే సాంకేతికంగా ఒక పది సీట్లు తగ్గి ఉండవచ్చు. డీఎంకే, అన్నాడీఎంకే కూటములు ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రాని నేపథ్యంలో విజయ్‌కి గవర్నర్ అవకాశం ఇస్తే పెద్దగా అభ్యంతరాలు ఉండేవి కాదు. విజయ్ కూడా తన బలాన్ని నిరూపించుకోవడానికి కేవలం రెండు వారాల సమయం అడిగారు. కానీ గవర్నర్ మ్యాజిక్ ఫిగర్ 118 మంది ఎమ్మెల్యేల మద్దతుంటే తప్ప ఆహ్వానించడం కుదరదని చెప్పారు. ఇప్పటికే ఐదుగురు సభ్యులున్న కాంగ్రెస్ విజయ్‌కి మద్దతు ప్రకటించింది. కావలసింది ఇంకో ఐదుగురు. నాలుగు సీట్లున్న కమ్యూనిస్టుపార్టీలు, రెండు సీట్లున్న ముస్లిం లీగ్ డీఎంకేతో యథావిధిగా కొనసాగుతామని ప్రకటించాయి. అన్నా డీఎంకే శిబిరంలోనే అభిప్రాయ భేదాలు తలెత్తినట్టు వార్తలు వచ్చాయి. ఉభయ ద్రవిడ పార్టీల కూటముల్లో ఉన్న ఇతర ప్రాంతీయ పార్టీలు పీఎంకే (4), ఏఎంకే (1), డీఎండీకే (1), వీసీకే (2) ముందుకొచ్చి విజయ్‌కి మద్దతిస్తే కథ సుఖాంతమవుతుంది. ఒకే సీటుకు పరిమితమైన బీజేపీ పరిణామాలను మౌనంగా గమనిస్తున్నది. అన్నా డీఎంకే, డీఎంకేల్లో ఒకరు మద్దతిస్తే విజయ్ ముఖ్యమంత్రి కావడానికి ఏ సమస్యా ఉండదు. డీఎంకే, అన్నా డీఎంకే కూటములు కలిస్తే కాంగ్రెస్, బీజేపీ సహకారం లేకపోయినా ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగే 121 సీట్ల బలం వారికి ఉన్నది. ఆ దిశగా మంతనాలు సాగుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. రాజకీయాల్లో అసంభవాలు ఉండవు కదాడ ఏమైనా జరగొచ్చు.

జననాడు
శుక్రవారం-08 - మే - 2026

# ఏసీ కొనుగోలు చేయాలనుకునేవారికి షాక్.. ధరలు మరోసారి పెంపు ఎంతంటే..?



సమ్మర్ వేళ ఏసీలు కొనుగోలు చేయాలనుకునేవారికి షాక్ తగులుతోంది. ఎయిర్ కండీషనర్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. జనవరి నుంచి ధరలను తయారీదారులు పెంచుతూనే ఉన్నారు. ఏసీల తయారీకి ఉపయోగించే ముడి సరుకు ధరలు యుద్ధం వల్ల పెరుగుతున్నాయి. ఇక ఎల్పీజీ గ్యాస్ సరఫరా కొరత వల్ల కూడా ధరలు పెరుగుతున్నాయి. సమ్మర్ రావడం, ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండంతో ఎండ వేడికి జనాలు అల్లాడిపోతున్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. దాదాపు 45 డిగ్రీల సెల్సియస్‌కు మించి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో హీట్‌తో పాటు వడగాల్పులు, ఉక్కబోతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో రోడ్లపై జనసంచారం తగ్గుతుండటంతో.. వేడి నుంచి తట్టుకునేందుకు ఇళ్లల్లో చల్లదనం కోసం ఏసీలు, కూలర్లు ఎక్కువగా వాడుతున్నారు. అయితే సమ్మర్ కారణంగా ఏసీలకు ఫుల్ డిమాండ్ పెరిగింది. దీంతో వీటి ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఏసీల ధరలు మూడు రెట్లు పెరిగాయి. ధరలు పెరిగినా ప్రజలు మాత్రం వీటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తూనే ఉన్నారు.

**మూడు రెట్లు పెరిగిన ధరలు**

బీఈఈ నిబంధనల్లో మార్పుల వల్ల జవవరిలో ఏసీల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఆ తర్వాత ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ఏసీ విడిభాగాల సరఫరాకు సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో తయారీదారులు ఏసీల ధరలను మరోసారి పెంచారు. అయితే ఇటీవల రాగి, ప్లాస్టిక్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు పెరిగాయి. ఈ క్రమంలో మరోసారి ఏసీల ధరలను కంపెనీలు పెంచేశాయి. నాలుగు నెలల్లోనే మూడు రెట్లు ధరలు పెరగడంతో కొనుగోలుదారులు షాక్ అవుతున్నారు. ఇక ఏసీల తయారీలో హీట్ ఎక్చేంజర్ల తయారీకి పెద్ద ఎత్తున వెల్డింగ్ అవసరం. ఈ వెల్డింగ్‌కు ఎల్పీజీ అవసరం. కానీ ఎల్పీజీ సరఫరాలో కొరత వల్ల ఏసీల ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది.

**మరింత పెరిగే అవకాశం**

జనవరి 1 నుంచి బీఈఈ నిబంధనల్లో కేంద్రం మార్పులు చేసింది. దీని వల్ల ఫైవ్-స్టార్ ఏసీల అవుట్ డోర్ యూనిట్లు పెద్దగా మారాయి. దీంతో ఏసీ యూనిట్ల విడిభాగాలు అందుబాటులో లేకుండా పోయాయి. దీని వల్ల తయారీ కంపెనీలు త్రీ స్టార్ ఏసీల ఉత్పత్తిని పెంచగా.. గత సంవత్సరం ఫైవ్-స్టార్ ఏషీలు ఈ ఏడాది త్రీ-స్టార్‌గా మారాయి. అయితే పాత స్టాక్ అయిపోతుండగా.. ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల కొత్త స్టాక్ రావడం లేదు. దీని వల్ల ప్రజలు తమకు ఇష్టమైన మోడళ్లను కొనుగోలు చేయలేకపోతున్నారు. ఈ ఏడాదిలో దక్షిణ రాష్ట్రాల్లో ఏసీల అమ్మకాలు భారీగా పెరిగాయి. 80 నుంచి 90 శాతం ఏసీల అమ్మకాలు పెరిగాయి. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. రానున్న రోజుల్లో ఏసీల ధరలు మరింత పెరిగే అవకాశముందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి.

# ప్రతీ ఏడాది మీ అకౌంట్లోకి రూ.60 వేలు.. కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే స్కీమ్.. వీరందరికీ వర్తింపు..



కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ఎప్పటినుంచో అమలు చేస్తోంది. ఈ పథకంలో కొంత మొత్తంలో ప్రీమియం చెల్లిస్తే.. 60 ఏళ్ల తర్వాత నెలనెలా పెన్షన్ పొందవచ్చు. ప్రతీ నెలా రూ.5 వేల వరకు పెన్షన్ పొందే సౌకర్యం ఇందులో ఉంది. ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ అందుతుంది. అదే ప్రైవేట్ ఉద్యోగులకు ఈపీఎఫ్‌వో ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలనెలా పెన్షన్ వస్తుంది. ఈపీఎఫ్‌వో సౌకర్యం లేనివారికి రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పెన్షన్ ప్రయోజనాలు ఉండవు. అంతేకాకుండా వివిధ రంగాల్లో పనిచేసేవారికి పీఎఫ్ సౌకర్యం అనేది ఉండదు. ఈ క్రమంలో అసంఘటిత రంగంలో పనిచేసేవారి కోసం కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో కొంతమొత్తంలో ప్రీమియం చెల్లిస్తే.. 60 ఏళ్ల తర్వాత పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో ఎవరెవరు చేరవచ్చు..? ఎంత పింఛన్ వస్తుంది? అనే విషయాలు చూద్దాం.

**ఏడాదికి రూ.60 వేలు**

2015లో అటల్ పెన్షన్ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు ఇందులో చేరేందుకు అర్హులు. 60 ఏళ్లు వచ్చేంతవరకు కొంత మొత్తంలో ప్రీమియం చెల్లిస్తే.. అందుకు సమానంగా ప్రభుత్వం మరికొంత చెల్లిస్తుంది. 60 ఏళ్ల తర్వాత మీకు నెలనెలా పెన్షన్ వస్తుంది. మీ చెల్లించే ప్రీమియంను బట్టి రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు పెన్షన్ పొందవచ్చు. అంటే ఏడాదికి రూ.12 వేల నుంచి రూ.60 వేల వరకు పొందవచ్చు. మీకు రూ.5 వేల పెన్షన్ కావాలంటే ప్రీమియం ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. అదే రూ.వెయ్యి కావాలంటే తక్కువ మొత్తంలో ఉంటుంది. ఇక మీ వయస్సును బట్టి కూడా ప్రీమియం మారుతూ ఉంటుది. చిన్న వయస్సులో చేరితే ప్రీమియం తక్కువగా ఉంటుంది. వయస్సు పెరిగే కొద్ది చేరితో ప్రీమియం ఎక్కువగా ఉంటుంది. మీ సమీపంలోని ఏదైనా బ్యాంక్‌కు వెళ్లి ఈ పథకంలో చేరవచ్చు. లేదా పోస్టాఫీస్ ద్వారా అయినా చేరవచ్చు. ప్రీమియం మీ అకౌంట్ నుంచి



ఆటోమేటిక్‌గా డెబిట్ అవుతుంది. అలాగే 60 ఏళ్ల తర్వాత మీ అకౌంట్లోనే నెలనెలా పెన్షన్ జమ అవుతుంది.

**60 ఏళ్ల తర్వాత మరణిస్తే..**

ఒకవేళ పథకంలో చేరిన వ్యక్తి 60 ఏళ్ల తర్వాత మరణిస్తే జీవిత భాగస్వామికి ప్రతీ నెలా పెన్షన్ లభిస్తుంది. జీవిత భాగస్వామి మరణించేంత వరకు పెన్షన్ వస్తుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 13.5 మిలియన్ల మంది కొత్తగా అటల్ పెన్షన్ యోజనలో చేరారు. 2026 ఏప్రిల్ 21 నాటికి 9 కోట్ల మందికి చేరుకోగా.. ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. పెన్షన్ ఫండ్ రెగ్యూలేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పథకాన్ని నిర్వహిస్తోంది. ఈ పథకం ద్వారా రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భరోసా అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు లభిస్తుంది.

# బంగారం కంటే వెండికి పెరుగుతున్న క్రేజ్ భవిష్యత్ అంతా దీనిదే..















ప్రస్తుతం గత కొద్ది రోజులుగా బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. కానీ సిల్వర్ ధరలు మాత్రం పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో బంగారం కంటే వెండికి క్రేజ్ పెరిగే అవకాశముందని అంటున్నారు. ఎందుకంటే వెండిని పారిశ్రామిక అవసరాల్లో బాగా ఉపయోగిస్తున్నారు. ఈ కారణంతో వెండికి డిమాండ్ పెరగనుంది.

కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లో కేజీ సిల్వర్ రేటు రూ.2.70 లక్షలుగా ఉంది. నిన్న రూ.2.75 లక్షలుగా ఉండగా.. ఇవాళ ఒక్కరోజే రూ.5 వేలు తగ్గింది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,53,550 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ రేటు రూ.1,54,750 వద్ద ఉంది.

**1 / 5**

వెండిలో హెచ్చుతగ్గులు ఎక్కువగా జరుగుతున్నాయి. దీని వల్ల షార్ప్ మూమెంట్స్ చూసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. యుద్ధ భయాల తగ్గడం వల్ల బంగారం ధరలు తగ్గవచ్చు. కానీ వెండికి ఇండస్ట్రీయల్ అవసరాల్లో ఉపయోగిస్తున్నందున ఎప్పటికీ డిమాండ్ కొనసాగుతూ ఉంటుంది. ఇదే వెండికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. దీంతో బంగారం కంటే జోరుగా వెండికి క్రేజ్ ఉంటుందని అంటున్నారు.

**2 / 5**

సోలార్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఈవీ వెహికల్స్ తయారీలో వెండికి బాగా డిమాండ్ పెరుగుతోంది. ఇక సెంట్రల్ బ్యాంకులు కూడా వెండిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నాయి. ఈ కారణంతో బంగారం కంటే వెండికి రానున్న రోజుల్లో డిమాండ్ పెరగడం వల్ల రిటర్న్స్ కూడా వచ్చే అవకాశముంది. దీంతో సిల్వర్‌లో ఇన్వెస్ట్ చేయడం అనేది మంచి ఆప్షన్‌గా చెబుతున్నారు.

**3 / 5**

రాబోయే 6 నుంచి 12 నెలల్లో వెండిలో పెట్టుబడి పెట్టినవారికి రిటర్న్స్ ఎక్కువ వస్తాయని నిపుణులు చెబుతున్నారు. వెండిలో పెట్టుబడి పెట్టినవారికి లాభాలను తెచ్చిపెట్టే అవకాశముందని అంటున్నారు. వెండి సురక్షితమైన పెట్టుబడిగా మారవచ్చని, పెట్టుబడులు మాత్రమే కాకుండా పారిశ్రామికంగా కూడా దీనికి డిమాండ్ ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. దీంతో వెండిలో పెట్టుబడి పెడితే కాసుల వర్షం కురుస్తుందని అంటున్నారు.

**4 / 5**

ప్రస్తుతం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతోండగా.. సిల్వర్ ధరలు మాత్రం భారీగా పెరుగుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ భయాలు కాస్త తగ్గడం, ఎలక్ట్రిక్ వెహికల్స్, సోలార్ రంగాల్లో వెండి వినియోగం పెరగడంతో వీటి ధరలు కొండెక్కుతున్నాయి. అయితే రాబోయే రోజుల్లో బంగారం కంటే వెండి మరింతగా పెరిగే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో వెండికి మరింత క్రేజ్ పెరుగుతుందని అంటున్నారు

# ఈ నకిలీ వెబ్‌సైట్లు ఓపెన్ చేయకండి ఫాస్టాగ్ విషయంలో కేంద్రం బిగ్ అలర్ట్..




ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకోవాలనుకుంటున్నారా..? గూగుల్‌లోకి వెళ్లి సెర్చ్ చేసి తెలియని వెబ్‌సైట్లో తీసుకుంటున్నారా..? అయితే మీరు జాగ్రత్తగా ఉండాల్సిందే. మీరు యాక్సెస్ చేసేది నకిలీ వెబ్‌సైట్ కావొచ్చు. ఇటీవల ఫాస్టాగ్ వార్షిక పాస్ అందిస్తామంటూ నకిలీ వెబ్‌సైట్లు పుట్టుకొస్తున్నాయి. దీంతో వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎన్‌హెచ్ఏఐ హెచ్చరించింది. ప్రస్తుతం టోల్ ఫీజు చెల్లింపులకు ఫాస్టాగ్ అనేది తప్పనిసరి అయింది. క్యాష్ పేమెంట్స్‌ను ఎన్‌హెచ్ఏఐ పూర్తిగా బంద్ చేయడంతో ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫాస్టాగ్ లేనివారు కూడా ఇప్పుడు తీసుకుంటున్నారు. ఇక కొంతమంది ఫాస్టాగ్ వార్షిక పాస్ కూడా తీసుకుంటున్నారు. అయితే కొన్ని నకిలీ వెబ్‌సైట్లు ఫాస్టాగ్ వార్షిక పాస్ పేరుతో వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఇటీవల ఇలాంటి మోసాలు పెరుగుతున్న క్రమంలో.. ఇది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా దృష్టికి వెళ్లింది. దీందో వాహనదారులను అలర్ట్ చేస్తూ ఎన్‌హెచ్ఏఐ ఒక ప్రకటన జారీ చేసింది. కొంతమంది నకిలీ వెబ్ సైట్లు సృష్టించి ఫాస్టాగ్ వార్షిక పాస్ అందిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి ఫేక్ వెబ్ సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

**ప్రభుత్వ వెబ్‌సైట్ల తరహాలో డిజైన్**

వాహనదారులను టార్గెట్‌గా చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న క్రమంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ఎన్‌హెచ్ఏఐ హెచ్చరించింది. కొంతమంది మోసగాళ్లు ప్రభుత్వ పోర్టల్స్ మాదిరిగా ఉండే వెబ్ సైట్లను క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ వెబ్‌సైట్లు అసలైన పోర్టల్స్‌లానే కనిపిస్తాయి. దీంతో వాహనదారులు చాలామంది తేడాలను గుర్తించలేకపోతున్నారు. దీంతో ఫాస్టాగ్‌కు సంబంధించి ఏ పనికైనా అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించాలని, నకిలీ ఫ్లాట్‌ఫామ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. అసలైన ఫాస్టాగ్ వెబ్‌సైట్ల డిజైన్‌ను కాపీ చేస్తూ నకిలీ వెబ్‌సైట్లను మోసగాళ్లు తయారుచేస్తున్నారు. ఈ లింకులను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు. దీంతో గూగుల్ సెర్చ్ ఫలితాల్లో ఇవి టాప్‌లో ఉంటున్నాయి. వెబ్‌సైట్లోకి వెళ్లగానే మొబైల్ నెంబర్, వెహికల్ నెంబర్, చెల్లింపు సమాచారం వంటి వివరాలను అడుగుతున్నారు. కొంతమంది నిజమైన వెబ్‌సైట్ అనుకుని చెల్లింపులు చేసి మోసపోతున్నారు.

**మోసపోకుండా ఉండాలంటే..?**

రాజమార్గయాత్ర యాప్‌లో మాత్రమే ఫాస్టాగ్ వార్షిక పాస్ లభిస్తుంది. దీని నుంచే మాత్రమే తీసుకోవాలి. ఇతర ఫ్లాట్‌ఫామ్‌లకు అధికారిక అనుమతి లేదు. దీంతో వేరే సైట్లను ఆశ్రయించవద్దు. మీకు తెలియని లేదా అనుమానాస్పద లింక్‌లను ఓపెన్ చేయవద్దు. ధృవీకరించని సైట్లలో మీ వాహనం లేదా ఫాస్టాగ్ వివరాలను పంచుకోవద్దు. రాజమార్గ యాత్ర యాప్‌ను మాత్రమే ఉపయోగించండి. ఈ సూచనలు పాటించడం వల్ల వాహనదారులు మోసగాళ్ల బారిన పడి డబ్బులు కోల్పోకుండా ఉంటారని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. ఇప్పటికైనా వాహనదారులు మోసపోకుండా ఉండాలంటే అధికారిక యాప్‌లను మాత్రమే వాడాలని, తెలియనివాటి జోలికి పోవద్దని సూచించింది.

# మీ ఒరిజినల్ సర్టిఫికెట్లు కాలేజీ వాళ్లు అట్టిపెట్టుకున్నారా..? ఇలా చేస్తే క్షణాల్లో తిరిగి ఇంటికొస్తాయ్




అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను అట్టిపెట్టుకోవడం చట్టరీత్యా నేరం. ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు తమ హక్కులను ఎలా కాపాడుకోవచ్చో తెలుసుకోండి. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా.. ఓ సారి స్టోరీ చూసేయండి. విద్యాసంస్థలు విజ్ఞానాన్ని పంచే దేవాలయాలు కావాలి. కానీ నేటి కాలంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులను తమ చెప్పుచేతల్లో ఉంచుకునే వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా అడ్మిషన్ల సమయంలో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకుని, కోర్సు మధ్యలో మారాలనుకున్నా లేదా ఇతర కారణాల వల్ల వెళ్లాలనుకున్నా వాటిని తిరిగి ఇవ్వకుండా వేధించడం ఒక ప్రధాన సమస్యగా మారింది. అయితే, ఇలా సర్టిఫికెట్లను అట్టిపెట్టుకోవడం చట్టరీత్యా నేరమని చాలామందికి తెలియదు. హైకోర్టు అడ్వకేట్ రవి కొండూరు ప్రకారం.. ఇంజనీరింగ్, మెడికల్ లేదా ఏదైనా వృత్తి విద్యా కోర్సుల్లో చేరేటప్పుడు ఒరిజినల్ సర్టిఫికెట్లను కాలేజీ కస్టడీలో ఉంచుకోవడం చట్టవిరుద్ధం. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(ఖ+జ) 2018 మార్గదర్శకాల ప్రకారం, కళాశాలలు కేవలం ధృవీకరణ కోసం మాత్రమే అసలు పత్రాలను చూడాలి. అడ్మిషన్ రికార్డుల కోసం కేవలం స్వీయ-ధృవీకరించిన (నావశ్రీట-ఛ్వర్వస) జిరాక్స్ కాపీలను మాత్రమే ఉంచుకోవాలి. విద్యార్థులు వేరే మంచి అవకాశం వస్తే వెళ్ళిపోతారనే భయంతో, వారిని బంధించడానికి కళాశాలలు ఈ అక్రమ మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఒకవేళ మీ సర్టిఫికెట్లను కళాశాల యాజమాన్యం తిరిగి ఇవ్వడానికి నిరాకరిస్తే, విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదు. ముందుగా కళాశాల అనుబంధంగా ఉన్న యూనివర్సిటీ హెడ్‌కు ఫిర్యాదు చేయాలి. అక్కడ ఫలితం లేకపోతే నేరుగా ఖ+జకి ఆన్‌లైన్ లేదా మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. నిబంధనలు ఉల్లంఘించే కళాశాలలపై గుర్తింపు రద్దు చేయడం, గ్రాంట్లు నిలిపివేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అవగాహన లోపం వల్ల చాలా మంది తల్లిదండ్రులు కాలేజీల వేధింపులకు లొంగిపోతున్నారు. చట్టంపై అవగాహన కలిగి ఉండటం, ధైర్యంగా ఫిర్యాదు చేయడం ద్వారా మీ హక్కులను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## తక్కువ టైంలో ఎక్కువగా నీరు తాగుతున్నారా?
# ఇలా తాగితే ఏమవుతుందో తెలుసా?

వాటర్ ఇంటాక్సికేషన్ అంటే? - రోజుకు ఎంత వాటర్ తాగాలి?



'రోజూ తగినన్ని నీళ్లు తాగండి, అనారోగ్యాలు దరిచేరవు' అని డాక్టర్లు చెబుతుంటారు. నీరు మన శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా జీర్ణక్రియ, రక్త ప్రసరణ, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ, మెదడు సక్రమంగా పనిచేయడానికి కీలక పాత్ర పోషిస్తుంది.కానీ, కొంతమంది కళ్లు మూసుకుని గడగడా తాగేస్తారు. ఇలా తక్కువ సమయంలో అతిగా నీరు తాగడం ఆరోగ్యానికి ప్రమాదకరమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఒకేసారి అతిగా నీరు తాగడం వల్ల కలిగే పరిణామాలు, అది ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో ఇప్పుడు తెలుసుకుందాం! అతిగా నీరు తాగడం వల్ల : తక్కువ సమయంలో అతిగా నీరు తాగడం వల్ల రక్తం పలుచన అవుతుంది, శరీరంలోని ఎలక్ట్రోలైట్లు తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది. దీనివల్ల 'వాటర్ ఇంటాక్సికేషన్ల లేదా 'హైపోనట్రీమియా' అనే తీవ్రమైన పరిస్థితికి దారితీస్తుందని తెలిపింది. ఇలాంటి పరిస్థితిలో శరీర కణాలు నీటితో ఉబ్బిపోతాయి. మెదడుపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది కొన్నిసార్లు ప్రాణాంతకం కూడా కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణ ప్రజలలో ఇది అరుదుగా జరిగినప్పటికీ, క్రీడాకారులు, ఎక్కువసేపు వ్యాయామం చేసేవారు లేదా దాహం వేయకపోయినా నిరంతరం నీరు తాగే వారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు.

### ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరం :

నిరంతరం రంగులేని మూత్రం శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ నీరు తాగినప్పుడు మూత్రం రంగు కోల్పోయి నీళ్లలా కనిపిస్తుంది. ఇది రక్తం లోని సోడియం వంటి ఎలక్ట్రోలైట్లను తగ్గించి హైపోనాట్రేమియాకు దారితీసే ప్రమాదం ఉంది. లేత పసుపు రంగులో ఉండటం శరీరం సరైన మోతాదులో హైడ్రేటెడ్‌గా ఉందని చెప్పడానికి ఒక సంకేతం.

### కిడ్నీలపై భారం :

కిడ్నీలు గంటకు సుమారు 0.8 నుంచి 1.0 లీటర్ల నీటిని మాత్రమే బయటకు పంపగలవు. అంతకంటే ఎక్కువ తాగితే కిడ్నీలపై అధిక భారం పడుతుందంటున్నారు నిపుణులు. ఎక్కువ నీరు తాగినప్పుడు, కిడ్నీలు అదనపు నీటిని తొలగించలేవని ఝఎశీఎశ్రీఅఅఅఎ అధ్యయనం పేర్కొంది.

### వికారం, వాంతులు, మైకం :

శరీరంలో సోడియం లెవల్స్ తగ్గిపోవడం వల్ల వికారం, వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని చాలామంది డీహైడ్రేషన్ అని అనుకుంటారు. కానీ ఇది అతిగా నీరు తాగడం వల్ల వస్తుంది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు నీళ్లు అవసరానికి మించి తాగితే కిడ్నీ, గుండెపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. ఒకేసారి ఎక్కువ మోతాదులో నీళ్లు తాగితే గుండెకు రక్తం పంప్ కావడం కష్టమవుతుంది. గుండె, ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడం, చేతులు, కాళ్లు వాపులు వస్తాయి. - డాక్టర్ అమ్మన్న నలమాటి, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, విజయవాడ

### మెదడు వాపు కారణంగా తలనొప్పి :

శరీరంలో సోడియం స్థాయిలు తగ్గినప్పుడు మెదడు కణాలలోకి నీరు చేరి అవి వాపునకు గురవుతాయి, దీనివల్ల తీవ్రమైన తలనొప్పి వస్తుంది.

### గందరగోళం, మతిమరుపు :

అధిక నీటి వినియోగం వల్ల మెదడు పనితీరు ప్రభావితమై దృష్టి పెట్టలేకపోవడం, చిరాకు లేదా అలసట కలుగుతాయి.

### చర్మం వాపు :

చేతులు, కాళ్లు, పెదవులు, ముఖం వాపునకు గురవుతాయి. చర్మం వెలవెలబోయినట్లు లేదా సాగినట్లు కనిపిస్తుంది.అలసట, బలహీనత: అదనపు నీటిని బయటకు పంపడానికి కిడ్నీలు ఎక్కువగా శ్రమించడం వల్ల శరీరం అలసిపోయినట్లు అనిపిస్తుంది.

### కండరాల తిమ్మిర్లు :

ఎలక్ట్రోలైట్స్ లోపం వల్ల కండరాలలో తిమ్మిర్లు లేదా నొప్పులు రావచ్చు.

### ఫిట్స్ వచ్చే ప్రమాదం:

తీవ్రమైన పరిస్థితుల్లో సోడియం స్థాయిలు అకస్మాత్తుగా పడిపోయి ఫిట్స్ రావడం లేదా స్పృహ తప్పిపోవడం జరగవచ్చు. తక్కువ వ్యవధిలో అధిక మొత్తంలో నీరు తాగినప్పుడు సంభవించే మెదడు వాపు, మూర్ఛ లాంటి సమస్యలు వస్తాయని ంఝఅవఅఎవఎఅతీవష్ అధ్యయనం పేర్కొంది.

### శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది :

మెదడు వాపు శ్వాస వ్యవస్థపై ప్రభావం చూపుతుంది, ఇది ప్రాణాంతకంగా మారవచ్చు. ఎంత నీరు త్రాగాలి? : వయసు, శారీరక శ్రమ, ఆరోగ్య పరిస్థితులతో పాటు ఉష్ణోగ్రతలు, వాతావరణాలపై నీటి మోతాదు ఆధారపడి ఉంటుంది. ఈ క్రమంలో వాతావరణం, ఆహార పద్ధతుల దృష్ట్యా పురుషులు 3 లీటర్లు, మహిళలు 2.2 నుంచి 2.5 లీటర్ల నీళ్లు తాగాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అధ్యయనం పేర్కొంది. మామూలుగా మహిళలు రోజుకు సగటున 9 కప్పులు, పురుషులు సగటున 13 కప్పుల నీటిని తాగాలని చీ×ఎ అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఇకపై 10 నిమిషాల్లో డెలివరీ లేదు
# కేంద్రం జోక్యంతో వెనక్కి తగ్గిన ఈ కామర్స్ సంస్థలు

ఈ-కామర్స్ సంస్థల ప్రతినిధులతో కేంద్ర కార్మిక శాఖ మంత్రి భేటీ- 10 నిమిషాల డెలవరీ విధానాన్ని నిలిపివేయాలని ఆదేశం

10 నిమిషాల్లో డెలివరీ నిబంధన విషయంలో గిగ్ వర్కర్లకు ఊరట లభించింది. కేంద్ర కార్మిక శాఖ జోక్యంతో ఈ కామర్స్ సంస్థలు వెనక్కి తగ్గాయి. ఇకపై 10 నిమిషాల డెలివరీ విధానాన్ని నిలిపివేయడానికి బ్లింకిట్ లాంటి ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలు అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గిగ్ కార్మికుల రక్షణ, భద్రత, మెరుగైన పని పరిస్థితులను కల్పించే లక్ష్యంతో కేంద్రం ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. పది నిమిషాల డెలివరీ విధానంతో గిగ్ వర్కర్లపై తీవ్రమైన ఒత్తిడి ఉంటోందన్న విమర్శలు ఉన్నాయి. పలువురు ప్రమాదాలకు కూడా గురైనట్లు వార్తలు వచ్చాయి. దీంతో కేంద్ర కార్మికశాఖ జోక్యం చేసుకుంది. మంగళవారం దిల్లీలో గిగ్? వర్కర్ల భద్రత విషయంపై బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సహా పలు క్విక్ కామర్స్ సంస్థల ప్రతినిధులతో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్?సుఖ్ మాండవీయ భేటీ అయ్యారు. పది నిమిషాల డెలివరీ విధానాన్ని నిలిపివేయాలని ఈ-కామర్స్ సంస్థలను ఆదేశించారు. ఈ క్రమంలోనే పది నిమిషాల నిబంధనను తొలగించడానికి ఆయా సంస్థలను అంగీకరించినట్లు తెలిసింది.

### మారిన బ్లింకిట్ ట్యాగ్‌లైన్

కేంద్ర ఆదేశాల మేరకు చర్యలు చేపట్టిన బ్లింకిట్ 10 నిమిషాల విధానాన్ని తొలగిస్తున్నట్లు పేర్కొంది. బ్రాండింగ్ నుంచి తన 10 నిమిషాల ట్యాగ్?లైన్? తొలగించింది. 10వేలకుపైగా వస్తువులు పది నిమిషాల్లో డెలివరీ అన్న ట్యాగ్‌లైన్‌ను సవరించింది. 30వేలకుపైగా వస్తువులు మీ ఇంటి వద్దకే అన్న నూతన ట్యాగ్‌లైన్‌ను మార్చింది. త్వరలోనే మిగతా ప్లాట్‌ఫామ్‌లు సైతం 10 నిమిషాల డెలివరీ నిబంధనను తొలగించే అవకాశం ఉంది.

### గిగ్? వర్కర్లపై చర్చ

గత కొన్ని వారాలుగా గిగ్ వర్కర్ల పని పరిస్థితులపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశంలో క్విక్ కామర్స్ సంస్థలు అందిస్తున్న 10 నిమిషాల డెలివరీ వ్యవస్థపై ఆప్? ఎంపీ రాఘవ్ చద్దా మాట్లాడారు. ఈ పద్ధతిలో గిగ్ కార్మికుల పట్ల ఆయా సంస్థలు దారుణంగా వ్యవహరిస్తున్నాయని అని అన్నారు. డెడ్‌లైన్‌ను అందుకునేందుకు కార్మికులు తీవ్ర ఒత్తిడిలో పాటు కొన్నిసార్లు కఠినమైన వాతావరణంలోనూ పనిచేయాల్సి వస్తోందన్నారు. క్విక్ కామర్స్? యాప్? ఆధారిత డెలివరీ, సేవల సంస్థలపై నియంత్రణలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే గిగ్ వర్కర్లకు గౌరవం, రక్షణ, న్యాయమైన వేతనం, సామాజిక భద్రత అవసరమని ఆయన స్పష్టం చేశారు. క్విక్ డెలివరీలను తీసేయాలని గిగ్ వర్కర్లు ఇటీవల దేశవ్యాప్త సమ్మె కూడా చేశారు. డిసెంబర్ 25, 31న గిగ్ వర్కర్ల యూనియన్లు మెరుగైన జీతం, సామాజిక భద్రతా ప్రయోజనాలను డిమాండ్ చేస్తూ ఆందోళనలు నిర్వహించాయి. వారి డిమాండ్లలో 10 నిమిషాల డెలివరీ కూడా ఉంది. ఇదిలా ఉండగా, గిగ్? వర్కర్ల సంక్షేమం కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్?లలో కొన్ని నిబంధనలు పొందుపరిచింది. అగ్రిగేటర్లు తమ వార్షిక టర్నోవర్‌లో 1-2 (కార్మికులకు చెల్లించే మొత్తంలో 5% వరకు) సామాజిక భద్రత నిధికి కేటాయించడం తప్పనిసరి చేసింది

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషోపై భారీ ఫైన్- ఏం జరిగిందంటే?

చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయం- పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ-జబ్రూూూ చర్యలు



చట్టవిరుద్ధంగా వాకీటాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. వినియోగదారుల రక్షణ చట్టం--2019తో పాటు టెలికాం నిబంధనలను ఉల్లంఘించినందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మెటా (ఫేస్‌బుక్ మార్కెట్‌ప్లేస్) సహా మొత్తం 8 సంస్థలకు రూ.44 లక్షల వరకు జరిమానా విధించింది. ఆన్‌లైన్ వేదికల్లో లైసెన్స్ అవసరమైన వాకీటాకీలను ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్నట్లు గుర్తించిన జబ్రూూూ, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ మేరకు మొత్తం 13 ఈ-కామర్స్ సంస్థలకు నోటీసులు జారీ చేసింది. విచారణ అనంతరం ఎనిమిది సంస్థలపై తుది ఉత్తర్వులు జారీ చేసి జరిమానాలు విధించింది.

### నిబంధనలు ఏంటి?

సాధారణంగా 446.0 నుంచి 446.2 వీఎఓ ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లో పనిచేసే పర్సనల్ మొబైల్ రేడియోలు (ాపీ=) మాత్రమే లైసెన్స్ మినహాయింపులోకి వస్తాయి. ఈ పరిధిని దాటి పనిచేసే వాకీటాకీలను దిగుమతి చేయాలన్నా, విక్రయించాలన్నా తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాలి. అలాగే, లైసెన్సింగ్‌కు సంబంధించిన వివరాలను వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి పలు ఈ-కామర్స్ సంస్థలు అనధికార వాకీటాకీలను విక్రయిస్తున్నట్లు జబ్రూూూ గుర్తించింది. ఫ్రీక్వెన్సీ వివరాలు వెల్లడించకుండా, లేదా లైసెన్స్ అవసరం లేదంటూ తప్పుదారి పట్టించే ప్రకటనలతో ఉత్పత్తులను లిస్ట్ చేసినట్లు తేల్చింది.

### ఎవరికెంత జరిమానా?

విచారణ అనంతరం మీషో, మెటా ప్లాట్‌ఫామ్స్ (ఫేస్‌బుక్ మార్కెట్‌ప్లేస్), ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10 లక్షల చొప్పున జరిమానా విధించింది. అలాగే చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున ఫైన్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో సంస్థలు ఇప్పటికే జరిమానాలు చెల్లించినట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. మిగతా సంస్థల నుంచి చెల్లింపులు రావాల్సి ఉందన్నారు.

### ఏం తేలింది?

ఫ్లిప్‌కార్ట్‌లో వేల సంఖ్యలో వాకీటాకీలు విక్రయమైనప్పటికీ, చాలా లిస్టింగ్స్‌లో ఫ్రీక్వెన్సీ వివరాలు ఇవ్వలేదని జబ్రూూూ గుర్తించింది. అమెజాన్‌లోనూ అనుమతులు లేని ఉత్పత్తులు విక్రయమైనట్లు తేలింది. మీషోలో ఒకే విక్రేత వేల సంఖ్యలో వాకీటాకీలు విక్రయించినట్లు వెల్లడైంది. ఫేస్‌బుక్ మార్కెట్‌ప్లేస్‌లో లైసెన్సింగ్ వివరాలు లేకుండా వందల లిస్టింగ్స్ కనిపించాయి. కొన్ని సంస్థలు 'మేము కేవలం మధ్యవర్తులమే' అంటూ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించాయి. అయితే, ఉత్పత్తుల లిస్టింగ్, ప్రచారం, అమ్మకాలను సులభతరం చేసే వేదికలు పూర్తి బాధ్యత వహించాల్సిందేనని జబ్రూూూ స్పష్టం చేసింది.

### కొత్త మార్గదర్శకాలు

ఇకపై ఇలాంటి ఉల్లంఘనలు జరగకుండా ఉండేందుకు 2025కి సంబంధించిన కొత్త మార్గదర్శకాలను జబ్రూూూ విడుదల చేసింది. వాకీటాకీలు వంటి రేడియో పరికరాలను లిస్ట్ చేయడానికి ముందు ఫ్రీక్వెన్సీ, జూూూ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించింది. తప్పుదారి పట్టించే ప్రకటనలను నిషేధించడంతో పాటు, ఆటోమేటెడ్ మానిటరింగ్ వ్యవస్థలను అమలు చేయాలని సూచించింది.

### భద్రతా హెచ్చరిక

అనధికార వాకీటాకీలు దేశ భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని జబ్రూూూ హెచ్చరించింది. పోలీస్, విపత్తు నిర్వహణ, అత్యవసర సేవల కమ్యూనికేషన్ వ్యవస్థలకు అంతరాయం కలిగే ప్రమాదం ఉందని తెలిపింది. వినియోగదారులు కూడా ఇలాంటి ఉత్పత్తులు కొనుగోలు చేస్తే చట్టపరమైన సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో ఇంకా కొన్ని సంస్థలపై విచారణ కొనసాగుతోందని జబ్రూూూ వెల్లడించింది.

# నిద్ర ఎక్కువైనా అనర్థమే రోజుకు ఎన్ని గంటలు నిద్రించాలి పరిశోధనలు ఏం చెప్తున్నాయంటే!

9 గంటల కంటే ఎక్కువ నిద్రపోతున్నారా?

ఇలా చేయాలంటున్న నిపుణులు!



ఆరోగ్యం, మానసిక స్థిరత్వానికి నిద్ర చాలా అవసరం. నిద్ర లేకపోవడం ఆరోగ్యానికి హానికరం అని చాలా మందికి తెలుసు. కానీ, అతిగా నిద్రపోవడం కూడా ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో తొమ్మిది గంటల కంటే ఎక్కువ సమయం నిద్రపోయే వ్యక్తులకు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, వారు అకాల మరణం పొందే అవకాశం కూడా ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అయితే, ఎక్కువ సమయం నిద్రపోవడమే ఆరోగ్య సమస్యలకు ప్రత్యక్ష కారణమా లేక శరీరంలో ఉన్న ఇతర శారీరక, మానసిక సమస్యల వల్ల ఇలా జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం! కుంగుబాటు, దీర్ఘకాలిక వ్యాధులు, మందుల వాడకం, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల నిద్ర సమయం పెరుగుతుంది. ఈ క్రమంలో అతిగా నిద్రపోవడం లేదా రాత్రికి 9 గంటల కంటే ఎక్కువ నిద్రపోవడం కూడా కార్డియోమెటబాలిక్ సింద్రోమ్, గట్టిపడిన ధమనులు, స్ట్రోక్ లేదా గుండె జబ్బు లేదా స్ట్రోక్ వల్ల మరణించే ప్రమాదం పెరగడంతో ముడిపడి ఉంటుందని ాఎవతీఅఝఎ ఎఝతీ ాంంశీఎఝఅశీఅ అధ్యయనం పేర్కొంది.

### ఆరోగ్య సమస్యలు :

క్రమం తప్పకుండా తగినంత నాణ్యమైన నిద్ర లేకపోవడం వల్ల అనేక వ్యాధులు, రుగ్మతలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని, ఇవి గుండె జబ్బులు, స్ట్రోక్ నుంచి ఊబకాయం, చిత్తవైకల్యం వరకు ఉంటాయని చీవఎ ఱఅ ఎఝశ్రీష్ణ అధ్యయనం పేర్కొంది. అయితే, ఎనిమిది నుంచి తొమ్మిది గంటల కంటే ఎక్కువ నిద్రపోవడం వల్ల మరణాల రేటు పెరుగుతుందని గణాంకాలు చెబుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఎక్కువ సమయం నిద్రపోయే వారు, 7-8 గంటలు నిద్రపోయే వారి కంటే 30-50% ఎక్కువగా మరణించే అవకాశం ఉంది. అయితే, ఎక్కువ నిద్రపోవడమే నేరుగా వ్యాధులకు కారణమని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు. ఇతర ఆరోగ్య సమస్యలే నిద్ర అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆరోగ్యవంతుల్లో రాత్రిపూట కనీసం 7 గంటల నిద్ర అవసరమని ఝతీఝతీఎ ఎఝశ్రీష్ణ ాబఎశ్రీఅంష్ణఅఅష్ణ అధ్యయనం పేర్కొంది.

### డిప్రెషన్ :

డిప్రెషన్ ఉన్న 15 మందిలో అతిగా నిద్రపోవడం ఒక లక్షణం అని అధ్యయనం పేర్కొంది. డిప్రెషన్‌తో బాధపడేవారు తరచుగా నిద్రపోవడానికి ఇబ్బంది పడతారు లేదా అతిగా నిద్రపోతారు. ఎందుకంటే, డిప్రెషన్ తరచుగా అలసటకు కారణమవుతుంది, ఇది వివిధ మార్గాల్లో నిద్రకు అంతరాయం కలిగిస్తుందని అధ్యయనం పేర్కొంది.

### అంతర్లీన ఆరోగ్య సమస్యలు :

అనేక దీర్ఘకాలిక వ్యాధుల వల్ల శరీరం ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుంది. ఎక్కువ సమయం నిద్రపోయే వారిలో ఆరోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉందని ష్ణశీజూ అధ్యయనం పేర్కొంది. టైప్ 2 డయాబెటిస్ గుండె జబ్బులు ఊబకాయం డిప్రెషన్ తలనొప్పి శరీరం దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడుతున్నప్పుడు, కోలుకోవడానికి ఎక్కువ నిద్ర అవసరమవుతుంది. కాబట్టి, ఎక్కువ నిద్ర అనేది అనారోగ్యానికి ఒక 'సంకేతం' మాత్రమే తప్ప, అది స్వయంగా అనారోగ్యాన్ని కలిగించకపోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

### జీవనశైలి అలవాట్లు:

మితంగా కెఫీన్ తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర సమయం తగ్గే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు, శారీరక శ్రమ తక్కువగా ఉండటం, క్రమశిక్షణ లేని దినచర్య వల్ల నిద్ర సమయం పెరుగుతుందట. ఆల్కహాల్ కూడా నిద్రపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. అతిగా నిద్రపోవడం అనేది నేరుగా ఒక వ్యాధి కాకపోవచ్చు, కానీ అది శరీరంలో దాగి ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలకు ఒక హెచ్చరిక సంకేతం. కుంగుబాటు, దీర్ఘకాలిక వ్యాధులు, మందుల ప్రభావం లేదా సామాజిక ఒంటరితనం వంటివి నిద్ర సమయాన్ని పెంచుతాయి. కేవలం నిద్రపోయే గంటల మీద మాత్రమే దృష్టి పెట్టకుండా, మన శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితిని కూడా గమనించుకోవడం చాలా ముఖ్యం. దీనివల్ల సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# భారత్?లో 5జీ యూజర్లు 40 కోట్లు- ప్రపంచంలోనే రెండోస్థానం జ్యోతిరాదిత్య సింధియా

110 కోట్ల యూజర్లతో చైనా మొదటి స్థానం- 35 కోట్ల వినియోగదారులతో అమెరికా మూడో స్థానం- తర్వాతి స్థానాల్లో యూరోపియన్ యూనియన్, జపాన్?




ప్రపంచంలో 5జీ నెట్?వర్క్? వినియోగంలో భారత్? రెండో అతిపెద్ద దేశంగా నిలిచిందని భారత కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. రోజురోజుకు 5జీ నెట్?వర్క్? వినియోగదారుల సంఖ్య పెరుగుతోందని, ఇది అందుబాటులోకి వచ్చిన అనతికాలంలోనే వినియోగదారుల సంఖ్య 40 కోట్ల మార్కును దాటిందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో ఓ పోస్ట్? చేశారు. "40 కోట్లకు పైగా 5 వినియోగదారులతో, భారత్? నేడు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద 5 చందాదారుల స్థావరంగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా ఈ సాంకేతికతను స్వీకరిస్తున్న దేశాలలో ఒకటిగా నిలిచింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశపు 5 ప్రస్థానం పరిమాణం, వేగం, డిజిటల్ పరివర్తనలో కొత్త ప్రపంచ ప్రమాణాలను నెలకొల్పుతోంది." అని ఎక్స్?లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా, 110 కోట్ల యూజర్లతో చైనా మొదటి స్థానంలో నిలువగా, 35 కోట్ల వినియోగదారులతో అమెరికా మూడో స్థానంలో నిలిచింది. 20 కోట్ల యూజర్లతో యూరోపియన్? యూనియన్?, 19 కోట్ల వినియోగదారులతో జపాన్? తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

### 2022లో 5జీ సేవలు ప్రారంభం!

మరోవైపు, భారత్?లో 2022లో 5జీ సేవలు ప్రారంభమైనప్పటి నుంచి వినియోగదారుల సంఖ్య వేగంగా పెరుగుతోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. దాదాపు 25 కోట్ల మంది మొబైల్ వినియోగదారులు 5 సేవలను ఉపయోగించడం మొదలుపెట్టారని తెలిపింది. దీంతో భారత్?లో ఇంటర్నెట్ కనెక్షన్లు 100 కోట్ల మైలురాయిని దాటి 100.29 కోట్లకు చేరుకున్నాయని వివరించింది. "ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా, స్వదేశీ నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున విస్తరించడం కూడా గణనీయమైన మార్పును తీసుకొచ్చాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో ఇటువంటి సాంకేతికతను అభివృద్ధి చేయడానికి దశాబ్దాలు పట్టినప్పటికీ, 5జీ సాంకేతికతను అభివృద్ధి చేయడానికి కేవలం 2 సంవత్సరాలు పట్టింది. దీనితో పాటు, ప్రతిష్టాత్మకమైన భారత్ 6+ మిషన్ కింద స్వదేశీ 6+ పరిశోధన, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో పురోగతి సాధించనుంది" అని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.

### రోజురోజుకు పెరిగిపోతున్న 5జీ యూజర్ల సంఖ్య

మరోవైపు, ప్రముఖ టెలికాం సంస్థలైన జియో, ఎయిర్‌టెల్ వేగంగా తమ 5జీ నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా విస్తరించాయి. కాస్త ఆలస్యంగా వొడాఫోన్ ఐడియా 5జీ సేవలను ప్రారంభించింది. ప్రభుత్వరంగానికి చెందిన టెలికాం సంస్థ బీఎస్‌ఎన్‌ఎల్ ఈ మధ్యే దేశవ్యాప్త 4జీ నెట్‌వర్క్‌కు శ్రీకారం చుట్టగా, త్వరలో 5జీకి అప్‌గ్రేడ్ చేయనుంది. 5జీకి సపోర్ట్ చేసే స్మార్ట్‌ఫోన్లు కూడా ప్రస్తుతం విరివిగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఈ సాంకేతికతను వాడేవారి సంఖ్య రాబోయే రోజుల్లో గణనీయం పెరిగే అవకాశం ఉంది.

### సిమ్ లేకుండానే, వైర్‌లెస్‌గా ఇంటర్నెట్ సేవలు!

ఇదిలా ఉండగా, గతేడాది క్వాంటమ్ 5జీ టెక్నాలజీతో సిమ్ లేకుండానే, వైర్‌లెస్‌గా ఇంటర్నెట్ సేవలను ప్రవేశపెడుతున్నట్లు బీఎస్‌ఎన్‌ఎల్ ప్రకటించింది. అయితే ఈ సేవలను హైదరాబాద్ అమీర్‌పేట ఎక్స్ఛేంజీ నుంచి బీఎస్‌ఎన్‌ఎల్ సీఎండీ రాబర్ట్ జె.రవి ప్రారంభించారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈ 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ సేవలను బీఎస్‌ఎన్‌ఎల్ మాత్రమే అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు కల్లా బెంగళూరు, పుదుచ్చేరి, విశాఖపట్నంతో పాటు తదితర నగరాల్లోనూ ఈసేవలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా 6జీ సేవలకూ సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. సుమారు రూ.300 కోట్ల పెట్టుబడితో, 60 పరిశోధనా సంస్థలతో కలిసి నూతన సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఒకేచోట కంప్యూటింగ్, డేటా నిల్వ, సెక్యూరిటీని ఉంచేలా మైక్రోడేటా సెంటర్ (ఎండీఎస్)ను హైదరాబాద్‌లో ప్రారంభించామని, రాబోయే రోజుల్లో దేశంలోని అన్నిచోట్ల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ గేట్‌వే ద్వారా టెలికమ్యూనికేషన్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# స్టైలిష్ లుక్ లో కృతి సనన్.. డీప్ అందాలతో సెగలు!



బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న కృతి సనన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతోనే కాదు అద్భుతమైన స్టైలిష్ మేకోవర్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఒక ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది ఈ ముద్దుగుమ్మ. అసలు విషయంలోకి వెళ్తే.. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ప్రోత్సాహంతో జరుగుతున్న ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026 వేడుకలో భాగంగా పలు బాలీవుడ్ తారలు రెడ్ కార్పెట్ పై మెరిసారు. ముంబై నగరంలో జరిగిన ఈవెంట్లో పలువురు సెలబ్రిటీలు తమ అందాలతో అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అదితి రావు హైదరి, కృతి సనన్, వేదాంగ్ రైనా , రసికా దుగ్గల్, మేధా శంకర్, ప్రతిభా రాంటా వంటి సెలబ్రిటీలు తమ అత్యుత్తమ ఫ్యాషన్స్ తో అందరి దృష్టిని మెప్పించారు. ఈ క్రమంలోనే విద్యుత్ దీపాల నడుమ రెడ్ కార్పెట్ పై తన అందమైన అవుట్ ఫిట్ తో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి సనన్. ఈ ఈవెంట్లో కృతి సనన్ వీ నెక్ సీక్వెన్డ్ టాప్ ను , ఫ్లోయీ ఫాంట్ తో జత చేసి పూర్తిగా తెల్లని దుస్తులను ధరించింది. పాయింటెడ్ వైట్ హీల్స్, నీట్ గా జుట్టును బన్ రూపంలో ముడి చేసి, గ్లాసీ మేకప్ తో తన లుక్ ను పూర్తి చేసింది. అయితే ఈ అందమైన లుక్ వెనుక ప్రముఖ కృతి సనన్ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ ఉందని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇంత అందమైన అవుట్ ఫిట్ ను డిజైన్ చేయడంతో ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా అవార్డ్స్ వేడుకల్లో కృతి సనన్ ను ఇంత అందంగా తీర్చిదిద్దినందుకు ఆమెకు అభిమానులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం సుకృతి స్టైల్ చేసిన కృతి సనన్ లుక్ అదిరి పోయిందని చెప్పవచ్చు. ఇందులో అమ్మడి అందానికి అభిమానులు కూడా ఫిదా అవుతున్నారు కృతి విషయానికి వస్తే.. మహేష్ బాబు హీరోగా సుకుమార్ దర్శ కత్వంలో వచ్చిన వన్ నేనొక్కడినే అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె ఆ తర్వాత బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తోంది. కృతి సినిమాల విషయానికొస్తే.. తెలుగులో మరొకసారి ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. ప్రముఖ డైరెక్టర్ శౌర్యువ్ దర్శకత్వంలో హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమాలో హీరోయిన్గా అవకాశాలు అందుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అఫీషి యల్ అనౌన్స్మెంట్ రానుంది .అలాగే రష్మిక తో కలసి కాక్ టెయిల్ 2 లో కూడా నటిస్తోంది.. నటిగానే కాకుండా నిర్మాతగా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఈ ముద్దుగుమ్మ. దో పట్టి చిత్రంతో నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టింది. మొత్తానికైతే అటు నటిగా ఇటు నిర్మాతగా మరింత బిజీగా మారిపోయింది కృతి సనన్.



# రష్మిక మందన్న కొత్త రికార్డుపై కన్ను!

హీరో యిన్ల కెరీర్ పెళ్లి తర్వాత ముగిసి పోతుందనే? ఆలోచనలు ఇప్పుడు కనుమరుగ వుతున్నాయి. ముఖ్యంగా సౌత్ హీరోయిన్లు పెళ్లి తర్వాత కూడా బాలీవుడ్ వంటి పెద్ద మార్కెట్‌లో జెండా పాతడం కొత్త ట్రెండ్‌గా మారింది. -జవాన్-- సినిమాతో నయనతార సృష్టించిన రికార్డులే దీనికి నిదర్శనం. ఇప్పుడు అదే బాటలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. రష్మిక మందన్న - విజయ్ దేవరకొండ ఇటీవలే వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రష్మిక నటిస్తోన్న మొదటి బాలీవుడ్ చిత్రం కావడంతో -కాక్టెయిల్ 2- పై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 19న విడుదలవుతున్న ఈ సినిమాతో రష్మిక హిందీ ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో? అన్నది ఆసక్తికరంగా మారింది. గతంలో దీపికా పదుకొనేకు మంచి బ్రేక్ ఇచ్చిన -కాక్టెయిల్- ఫ్రాంచైజీలో రష్మిక భాగం కావడం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్ గా మారుతుంది. నయనతార పెళ్లి తర్వాత షారుఖ్ ఖాన్ సరసన నటించి(జవాన్) సెన్సేషన్ సృష్టించి నట్లుగానే రష్మిక కూడా ఈ సీక్వెల్‌లో షాహిద్ కపూర్, కృతి సనన్ వంటి స్టార్లతో స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. పెళ్లి అనేది ఒక నటి సృజనాత్మకతకు అడ్డంకి కాదని నిరూ పించడానికి ఆమె ఈ ప్రాజెక్టును ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా రష్మికలోని టాలెంట్‌ను గుర్తించి ఆమెకు వైవిధ్యమైన పాత్రలను ఆఫర్ చేస్తున్నారు. -కాక్టెయిల్ 2- చిత్రంలో రష్మిక పాత్ర ఎంతో గ్లామరస్‌గా, ఎమోషనల్‌గా ఉండబో తోందని సమాచారం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత ఆమెలో వచ్చిన ఆ కొత్త వెలుగు , పరిణతి వెండితెరపై మ్యాజిక్ చేస్తుందని అభిమా నులు ఆశిస్తున్నారు. ఈ సినిమా హిట్టయితే? పెళ్లి తర్వాత కూడా బాలీవుడ్‌లో అత్యధిక రెమ్యూనరేషన్ అందుకునే సౌత్ హీరో యిన్ల జాబితాలో ఆమె అగ్రస్థానానికి చేరుకుంటుంది. టాలీవుడ్, కోలీవుడ్‌లో సత్తా చాటిన రష్మికకు హిందీలో నిలదొక్కుకోవడం అత్యంత ముఖ్యం. -పుష్ప 2' సక్సెస్ ఎలాగూ ఆమె వెంటే ఉన్నా? సోలో బాలీవుడ్ హిట్ ఆమె ఇమేజ్‌ను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్తుంది. నయనతార బాటలో పయనిస్తూ? పెళ్లి తర్వాత కూడా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించడానికి -కాక్టెయిల్ 2- హిట్ అనేది వేదికగా భావిస్తోంది. ఈ సినిమా రిజల్ట్ కోసం రష్మికతో పాటు ఆమె ఫ్యాన్స్ కూడా ఎంతో ఆత్రుతగా వేచి చూస్తున్నారు. పెళ్లి తర్వాత హీరోయిన్ల సెకండ్ ఇన్నింగ్స్ ఇప్పుడు గోల్డెన్ ఇన్నింగ్స్‌గా మారుతోంది. రష్మిక మందన్నా తన ప్రతిభతో బాలీవుడ్‌లో కొత్త రికార్డులను తిరగరాయాలని పట్టుదలతో ఉంది. జూన్ 19న విడుదలవుతున్న చిత్రం ఆమె కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుందా? లేదా? అన్నది చూడాలి. ఏదేమైనా? నయనతార రికార్డుల/ అందుకోవడానికి రష్మికకు అన్ని అర్హతలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఫ్యాషన్‌కే కొత్త డెఫినిషన్.. మెట్ గాలాలో రక్తనాళాల డ్రెస్‌తో వైరల్ అయిన డిజైనర్



ఫ్యాషన్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మక వేదికగా గుర్తింపు పొందిన మెట్ గాలా మరోసారి ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకుంది. ప్రతి ఏడాది మే నెలలో ది మెట్రోపాలిటన్ మ్యూజియమ్ ఆఫ్ ఆర్ట్, న్యూయార్క్ లో నిర్వహించే ఈ భారీ ఫ్యాషన్ ఈవెంట్ ఈసారి కూడా గ్లామర్, కళాత్మకత, వినూత్న ఆలోచనల సమ్మేళనంగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ డిజైనర్లు, మోడల్స్, హాలీవుడ్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, ఫ్యాషన్ ఐకాన్లు పాల్గొన్న ఈ వేడుకలో కొందరు ఇండియన్స్ కూడా పాల్గొన్నారు. ఈ ఏడాది మెట్ గాలా థీమ్ కాస్ట్యూమ్ ఆర్ట్ కావడంతో ప్రతి సెలబ్రిటీ తనదైన కాన్సెప్ట్‌తో రెడ్ కార్పెట్‌పై అడుగుపెట్టారు. అయితే ఈసారి మెట్ గాలాలో అందరి దృష్టినీ పూర్తిగా తనవైపు తిప్పుకున్నది డిజైనర్ ఎడా సాన్సెల్ ఉస్తున్ రూపొందించిన వినూత్న క్రియేషన్. సాధారణ ఫ్యాషన్ డ్రెస్‌లకు పూర్తి భిన్నంగా, మానవ శరీరంలోని రక్తనాళ వ్యవస్థను ప్రత్యక్షంగా కనిపించేలా రూపొందించిన ఫ్యూచరిస్టిక్ డిజైన్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. శరీరంపై రక్తనాళాలు, నరాల నిర్మాణం కళాత్మకంగా ప్రవహిస్తున్నట్టుగా కనిపించే ఈ కాన్సెప్ట్ ఫ్యాషన్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఫ్యాషన్ అంటే కేవలం బట్టలే కాదు, అది శరీరాన్నే జీవించే కళా ఖండంగా మార్చే ప్రక్రియ అనే భావనను ఈ డిజైన్ ప్రతిబింబించిందని ఫ్యాషన్ విశ్లేషకులు అభిప్రా యపడుతున్నారు. ఈ క్రియేషన్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఎడా సాన్సెల్ ఉస్తున్, "మెట్ గాలా2026 నా సృష్టి, మానవ రక్తనాళ వ్యవస్థ నుంచి ప్రేరణ పొందాను, శరీరంపైనే కళను సజీవంగా మలిచే ప్రయత్నం ఇది" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఆమె రూపొందించిన కాస్ట్యూమ్ ఆర్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుంది. ఆ కాస్ట్యూమ్ వీడియోలకు లక్షల సంఖ్యలో వ్యూస్, కామెంట్లు వస్తుండగా, కొందరు దీన్ని ఫ్యూచర్ ఫ్యాషన్ గా అభివర్ణిస్తున్నారు. మరికొందరు ఫ్యాషన్, బయాలజీ, ఆర్ట్ మేళవింపుగా ప్రశంసిస్తున్నారు. మొత్తానికి మెట్ గాలా 2026 మరోసారి ఫ్యాషన్ ప్రపంచంలో సృజనాత్మకతకు హద్దులు లేవని నిరూపించింది. కాగా మెట్‌గాలా 2026లో భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మేఘా కృష్ణారెడ్డి సతీమణి సుధా రెడ్డి, రిలయన్స్ ఇండస్ట్రీస్ వారసురాలు ఇషా అంబానీ, జైపూర్ రాజవంశానికి చెందిన గౌరవి కుమారి తమ అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించారు. సంప్రదాయం, ఆధునికత కలిసిన వారి దుస్తులు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అయ్యాయి. వీరితో పాటు మోడల్ లారెన్ వాస్సర్, ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్ అరియానా ఫిలిప్ కూడా తమ ప్రత్యేక స్టైలింగ్‌తో ఆకట్టుకున్నారు.



# స్టన్నింగ్ లుక్ లో సెల్ఫీ ఫోజులతో ఆకట్టుకుంటున్న బుట్ట బొమ్మ!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బుట్ట బొమ్మగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఒక్క హిట్ కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం హిందీలో, తమిళ్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె ఇటు ఇంస్టాగ్రామ్ వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ మరింత ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్ లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిడ్ నైట్ బ్లూ ఎంబ్రాయిడరీ లెహంగా ధరించిన ఈమె.. స్ట్రా ప్లేస్ బ్లౌజ్ ధరించి, డైమండ్ చౌకర్ తో.. సహజ సిద్ధమైన స్ట్రెయిట్ హెయిర్ తో తన అద్భుతమైన మేకోవర్ ను పూర్తి చేసింది. వ్యానిటీ మిర్రర్లో సెల్ఫీ ఫోజులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి .ఇదిలా ఉండగా ఈమె హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఇటీవల ఈ సినిమా నుండి విడుదలైన వావ్ పాట ఇప్పటికే లక్షలాది వీక్షణలను దాటి అన్నిచోట్ల ట్రెండింగ్ లో నిలిచింది. బాలీవుడ్ లోనే కాకుండా ఇటు సౌత్ లో కూడా ఈ పాటకు విపరీతమైన రెస్పాన్స్ లభిస్తోంది. ఇందులో ఈమెతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు దిగ్గజ దివంగత నటుడు వినోద్ మెహ్రా కుమారుడైన నటుడు రోహన్ మెహ్రాతో డేటింగ్ చేస్తోందని పుకార్లు సోషల్ మీడియాను కుదిపేస్తున్నాయి. గత కొంతకాలంగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని అయితే ఈ విషయాన్ని మాత్రం బహిరంగంగా ప్రకటించడం లేదని చెప్పవచ్చు. ఇకపోతే వీరు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించకపోయినా ఇద్దరు ముంబైలోనే కలిసి ఉండటం.. పైగా కలిసి వెకేషన్ లకు, పార్టీలకు వెళ్లడం చూసి నెటిజన్స్ వీరిద్దరు నిజంగానే డేటింగ్ లో ఉన్నారనే కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం పూజా హెగ్డే హిందీలో వరుణ్ ధావన్ తో కలిసి హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ 5న ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే విజయ్ దళపతి జననాయగన్ చిత్రంలో కూడా నటించింది. ఈ సినిమా మే నెలలో విడుదల కానున్నట్లు సమాచారం. ఇక అసలే సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న పూజా హెగ్డే ఈ రెండు చిత్రాలతో మళ్ళీ గట్టి కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176